తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

తెలుగు-వెలుగు

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

96428 44456 | 97050 43131

శుక్రవారం జనవరి 9, 2026 | సంపుటి :03 | సంచిక :189 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## వీధిలో ప్రతి కుక్కను తరలించమని మేము చెప్పలేదు: సుప్రీంకోర్టు



వీధిలో ఉన్న ప్రతి కుక్కను తరలించాలని తాము చెప్పలేదని గతంలో ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు గురువారం స్పందించింది. కేవలం సంస్థలు, కార్యాలయాల దగ్గరి నుంచి మాత్రమే వాటిని తరలించమన్నామని పేర్కొంది. వీధి కుక్కల అంశం పై గురువారం కూడా విచారణ జరిగిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. పేజి 2లో

# భారత్‌పై 500 శాతం టారిఫ్‌లు..

## కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్..!



ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ద్వైపాక్షిక ఆంక్షల బిల్లుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఒకవేళ ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం వరకు సుంకాలు విధించేందుకు ట్రంప్‌నకు అధికారం లభిస్తుంది . ఈ బిల్లుకు సంబంధించి రిపబ్లికన్ సెనెటర్ లిండ్సీ గ్రాహమ్ ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టు చర్చనీయాంశమైంది.

ట్రంప్ తో భేటీ అయ్యి పలు కీలక అంశాలపై చర్చలు జరిపినట్లు గ్రాహమ్ తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనున్నట్లు వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ.. పేజి 2లో

## మమతా బెనర్జీ కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లారు..

### ఈడీ సంచలన వ్యాఖ్యలు



2లో

## మాడుగుల హాల్వా..

### టేస్ట్ అదిరింది: సీఎం చంద్రబాబు



గుంటూరు కలెక్టరేట్: గుంటూరు నగర శివారులో సరస్ ప్రదర్శన – అఖిల భారత డ్వాక్రా బజార్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పరిశీలించారు. ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం స్వయంగా పరిశీలించారు. పేజి 2లో ▶

## హైదరాబాద్‌లో భారీగా చైనా మాంజా పట్టివేత



హైదరాబాద్: నగరంలో నిషేధిత చైనా మాంజాను అధికారులు భారీగా పట్టుకున్నారు. దీని విలువ రూ. 1.2 కోట్లు ఉంటుందని అంచనా. ఢిల్లీ, సూరత్, మహారాష్ట్ర నుంచి దుకాణాదారులు చైనా మాంజాను తెప్పించే క్రమంలో వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు. దీనిపై నిషేధం ఉన్నప్పటికీ దుకాణాదారులు దీన్ని తెప్పిస్తున్నారు. పతంగులు ఎగురవేసే సమయంలో అవి తెగి మాంజా గాలిలో వేలాడుతున్నాయి. దీంతో వాహనాలపై ప్రయాణించేవారికి చుట్టుకొని తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

## చెట్టును ఢీ కొన్న కారు...

## నలుగురు విద్యార్థుల దుర్మరణం



శంకర్‌పల్లి: రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలో గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. మీర్జాగూడ వద్ద చెట్టును కారు ఢీ కొట్టిన ఘటనలో నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ముగ్గురు ఐసీఎఫ్ఏఐ వర్సిటీ విద్యార్థులు కాగా, మరొకరు ఎంజీఐటీ విద్యార్థి. మృతులను సూర్యతేజ, సుమిత్, శ్రీనిఖిల్, రోహిత్‌గా గుర్తించారు. నక్షత్ర అనే విద్యార్థినికి తీవ్రగాయాలయ్యాయి. ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరంతా మోకిల నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం: సీఎం రేవంత్

- 400 సీట్ల నినాదం: 2024 ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు ఆశించింది రాజ్యాంగాన్ని మార్చడానికేనని ఆయన వ్యాఖ్యానించారు.
- కాంగ్రెస్ పోరాటం: కాంగ్రెస్ పార్టీ ప్రజలను అప్రమత్తం చేయడం వల్లే బీజేపీ 240 సీట్ల వద్ద ఆగిపోయిందని, తద్వారా రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం ప్రస్తుతానికి వాయిదా పడిందని పేర్కొన్నారు.
- కార్పొరేట్ శక్తులు: దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు.



2లో

# బాగున్నారా.. అమ్మా..

## మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు



గజ్వేల్: ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ (ఖజ=) ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. పేజి 2లో

# తిరుమలలో పెరిగిన రద్దీ



వైకుంఠ ద్వార దర్శనానికి గురువారం ఆఖరి రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తిరుమలకు తరలివచ్చారు. దీంతో ఆలయ మాఢవీధులు భక్తుల గోవిందనామ స్మరణతో మారుమ్రోగిపోతున్నాయి. వివిధ ప్రాంతాల ను0చి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లన్ని నిండిపోగా శిలాతోరణం వరకు క్యూ లైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న 85,752 మంది తలనీలాలు సమర్పించుకోగా 19,443 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.69 కోట్లు

## వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తెరపైకి నదీ జలాల అంశం: బండి సంజయ్



2లో

## గూడ్స్ నుంచి విడిపోయిన బోగీలు

### వెంటనే గుర్తించడంతో తప్పిన ప్రమాదం



రాయదుర్గం పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలో రన్నింగ్ గూడ్స్ ఇంజన్ నుంచి బోగీలు విడిపోయిన ఘటన కలకలం రేపింది. మొలకలమూరు నుంచి జిందాల్‌కు వెళ్లే గూడ్స్ రైలు.. రన్నింగ్‌లో ఉండగా, 4వ వ్యాగన్ వద్ద లింక్ కట్ కావడంతో సుమారు 45 బోగీలు.. పేజి 2లో

## పరకామణి కేసు..

### బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి: హైకోర్టు




అమరావతి: పరకామణి చోరీ కేసు నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై.. తితిదే, పోలీసు అధికారులు కేసును బలహీనపర్చారని హైకోర్టు వ్యాఖ్యానించింది. సీఐడి, ఏసీబీ నివేదికల్లో నిందితుడు రవికుమార్, కుటుంబ సభ్యులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నట్లు స్పష్టమవుతోందని న్యాయస్థానం తెలిపింది. రవికుమార్ ప్రభుత్వ ఉద్యోగి పరిధిలోకి వస్తారని స్పష్టం చేసింది.

పేజి 2లో

# అదనపు గదుల నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యే శంకుస్థాపన



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకట రెడ్డి, అనపర్తి/రాజమహేంద్రవరం):**
రాజమహేంద్రవరం ఎస్_ వి టి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్మించే అదనపు తరగతి గదులకు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర శంకుస్థాపన చేశారు.గురువారం రూ.5 కోట్లతో నిర్మించే అదనపు తరగతి గదులకు ఎంపీ,ఎమ్మెల్యే,జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు సీసీ రోడ్లు ప్రారంభించి,గోశాలల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**- గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పాలన: ఎమ్మెల్యే నల్లమిల్లి**



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(cసత్తి వెంకట రెడ్డిc, అనపర్తి):**
గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.గురువారం రంగంపేట మండలం పెదరాయవరం లో రూ.29 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్ ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించి,రెండు లక్షల రూపాయలతో నిర్మించనున్న గోశాల షెడ్డు కు శంకుస్థాపన చేశారు.చంద్రేడు లో రూ.26 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించి, సబ్సిడీ ద్వారా రూ.రెండు లక్షలతో నిర్మించే గోశాల షెడ్డు కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం జరిగింది.అదే విధంగా రంగంపేటలో రూ.35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించి, గోశాలకు ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి రాజేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన వి శ్రీధర్ పటేల్ మిత్రుల బృందం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ కు చెందిన సీనియర్ నాయకులు వి. శ్రీధర్ పటేల్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేష్ గౌడ్, బిజెపి నాయకులు నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణకు వడ్డేపల్లికి ఆహ్వానం..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఈనెల 12వ తేదీన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మోతి నగర్‌లో నిర్వహించనున్న స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు ఎర్రస్వామి నాయకత్వంలో మూసాపేట్ డివిజన్ నాయకులతో కలిసివచ్చి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్ నాయకులు, మోతి నగర్ డివిజన్ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమంలో తాను కచ్చితంగా పాల్గొంటానని స్వామి వివేకానంద ఆశయాలు, భావజాలాన్ని సమాజంలో అమలు చేసే దిశగా అందరం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా కార్యక్రమంలో హాజరైన ప్రతి ఒక్కరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# మూసాపేటలో ఘనంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మనారాయణ మహాయాగము, హెూమాలు, ప్రత్యేక పూజా మహెూత్సవం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ డివిజన్ బిజెపి నాయకులు అంజి రెడ్డి పర్యవేక్షణలో, భరద్వాజ పీఠము వారి ధనుర్వాసాన్ని పురస్కరించుకొని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మనారాయణ మహాయాగము, హెూమాలు, ప్రత్యేక పూజా మహెూత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగింది. ఈ పవిత్ర పూజా కార్యక్రమానికి అంజి రెడ్డి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీ లక్ష్మనారాయణ స్వామి వారి దివ్య అనుగ్రహానికి పాత్రులయ్యారు.
ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు రాజేశ్వరరావుకి ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో ఆశీర్వదించారు. అనంతరం



రాజేశ్వరరావు మాట్లాడుతూ భరద్వాజ పీఠము వారి ఆధ్వర్యంలో ధనుర్వాసాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న మహాయాగాలు, హెూమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు ధర్మ పరిరక్షణకు, లోక కల్యాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు.శ్రీ లక్ష్మనారాయణ స్వామి వారి అనుగ్రహంతో దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే ఈ తరహా ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా యువతకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పై అవగాహన పెరిగి, మన ఆచారాల గొప్పతనం తరతరాలకు చేరుతుందని వివరించారు.
ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# రహ్మతాబాద్ దర్గా ప్రాంగణంలో రాజకీయ జోక్యంపై, యూనియన్ కార్యకలాపాలపై భక్తుల ఆందోళన

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి**
నెల్లూరు జిల్లా ॱా.ా. పేటలో ఉన్న రహ్మతాబాద్ దర్గా షరీఫ్ ౨ శాంతి, సామరస్యానికి ప్రతీకగా పేరుగాంచిన ఈ సుఫీ దర్గా ౨ ఇటీవలి కాలంలో పవిత్ర ప్రార్థనా స్థలంలో రాజకీయ జోక్యం, సంఘటిత కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయన్న ఆరోపణలతో చర్చకు వస్తోంది.
ఈ దర్గా హజ్రత్ సయ్యద్ ఖాజా రహ్మతుల్లా నయాబ్-ఎ-రసూల్ (రహ్) వారికి అంకితమై ఉంది. ప్రస్తుతం దర్గా పరిపాలనా వ్యవహారాలు ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు నియమించిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ద్వారా నిర్వహించబడుతున్నప్పటికీ, వంశపారంపర్య సజ్జాదా నషీన్ హజ్రత్ షాగులం నక్షబంద్ హఫీజ్ పాషా గారు సంప్రదాయబద్ధమైన ఆధ్యాత్మిక విధుల్లో కొనసాగుతున్నారు.

**కోర్టు పరిధిలో ఉన్న అంశాలు**

గతంలో హఫీజ్ పాషా గారు ముతవల్లీగా కూడా విధులు నిర్వర్తించారు. అనంతరం పరిపాలనా బాధ్యతలు వక్ఫ్ బోర్డుకు బదిలీ చేయబడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నియామకం జరిగింది.
ఈ పరిణామాలకు సంబంధించిన అంశాలు ప్రస్తుతం న్యాయస్థాన పరిధిలో ఉండగా, తుది నిర్ణయం కోర్టు చేతుల్లోనే ఉందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు.

సజ్జాదా నషీన్ (ఆధ్యాత్మిక పీఠాధిపతి) హెూదా, పరిపాలన బాధ్యత హెూదాలు వేర్వేరు అని, వీటిపై తుది స్పష్టత చట్ట ప్రకారమే రావాల్సి ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

**రాజకీయ నేతల సందర్శన సమయంలో**

ఇటీవల కొందరు ప్రభావవంతమైన రాజకీయ నాయకులు దర్గా సందర్శనకు రావడం, ఆ సందర్భంగా దర్గా ప్రాంగణంలోనే బహిరంగ వ్యాఖ్యలు చేయడం భక్తుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీసింది.
ఆ సందర్శన సమయంలో వంశపారంపర్య సజ్జాదా నషీన్



దర్గా ప్రాంగణంలో సంప్రదాయం ప్రకారం ఉన్నారని, అయినప్పటికీ ఆయన ఉనికిపై, పాత్రపై ప్రశ్నలు లేవనెత్తేలా వ్యాఖ్యలు జరిగాయని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.
ఇలాంటి వ్యాఖ్యలు పవిత్ర స్థలంలో చేయడం వల్ల భక్తుల్లో గందరగోళం, ఆధ్యాత్మిక భావోద్వేగాలకు భంగం కలుగుతోందని దర్గా పెద్దలు పేర్కొంటున్నారు.

**దర్గా సిబ్బంది ఒక యూనియన్‌గా ఏర్పడటం.**

స్థానికులు ప్రకారం, దాదాపు 40ఉ50 మంది దర్గా సిబ్బంది ఒక సమూహంగా ఏర్పడి, ఒక రాజకీయ ట్రేడ్ యూనియన్‌తో అనుబంధం కలిగి ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

సుఫీ దర్గాల్లో దర్గా సిబ్బంది యూనియన్లు ఏర్పడటం చాలా అరుదైన విషయం అని, రహ్మతాబాద్ దర్గా లో ఇది పూర్తిగా అపూర్వ పరిణామమని భక్తులు చెబుతున్నారు.

**ముఖ్యంగా,**
దర్గా ప్రాంగణంలోనే యూనియన్ సమావేశాలు, నినాదాలు, రాజకీయ నినాదాలు,లంగర్ ప్రాంతంలో సమావేశాలు నడవడం వల్ల భక్తుల ప్రార్థనలకు ఆటంకం కలుగుతోందని వారు వాపోతున్నారు.

**ఆధ్యాత్మిక వాతావరణానికి భంగం**



దేశం నలుమూలల నుంచి, విదేశాల నుంచీ కూడా వచ్చే భక్తులు శాంతి, ప్రార్థన, ఆధ్యాత్మిక తృప్తి కోసం దర్గా కు వస్తారని, రాజకీయ సమావేశాలు, నినాదాలు ఆ పవిత్రతను దెబ్బతీస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు.

వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాలు బయట ఉండవచ్చుగానీ, దర్గా ప్రాంగణంలో రాజకీయ కార్యకలాపాలు అనుమతించరాదని దర్గా సంప్రదాయాలు స్పష్టం చేస్తున్నాయని వారు చెబుతున్నారు.

**సంయమనం, పవిత్రత కాపాడాలని విజ్ఞప్తి**

మత పెద్దలు , న్యాయ నిపుణులు అభిప్రాయం
దర్గా వంటి ప్రార్థనా స్థలాలు పూర్తిగా రాజకీయాలకు అతీతంగా ఉండాలని, న్యాయస్థానాల్లో ఉన్న అంశాలు చట్ట ప్రకారమే తేలాలని సూచిస్తున్నారు.

**భక్తులు, స్థానిక పెద్దలు కోరేది ఒక్కటే:**

రహ్మతాబాద్ దర్గా షరీఫ్ తన ఆధ్యాత్మిక స్వరూపాన్ని కోల్పోకుండా, శాంతిఉసామరస్యానికి ప్రతీకగా కొనసాగాలి.

# విన సొంపైన లలిత సంగీతంతో అలరించిన సూరిబాబు

**- సూరిబాబు బృందాన్ని సత్కరించిన తాతన్న,లక్ష్మదేవి**

**తెలుగు-వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి (సత్తి వెంకట రెడ్డి, అనపర్తి):**
అనపర్తి శ్రీ శారదా సంగీత కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27 వ శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు టీటీడీ కల్యాణ మండపంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత,ఆకాశవాణి విజయవాడ కేంద్ర విద్వాంసులు కళారత్న విద్వాన్ మల్లాది సూరిబాబు బృందం గాత్ర సంగీత కచేరీ జరిగింది.గురువారం కర్ణాటక సంగీత కృతులను ఆలాపించి సూరిబాబు బృందం ఆహూతులను అలరింపచేసారు. వినసొంపైన లలిత సంగీత గీతాలతో ప్రేక్షకులకు రేడియో జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చారు.లలిత సంగీతాన్ని కూడా శాస్త్రీయ సంగీతానికి జోడించి చక్కని ప్రయోగాలు సూరిబాబు ఆకాశవాణి ద్వారా శ్రోతలకు అందించారు.ధూళిపాళ సాయి దీక్షతులు,



ఎస్.ఆర్. వినయ్ సహకార గానం అందించగా విద్వాన్ మావుడూరి సత్యనారాయణ శర్మ వాయులీనంపై, విద్వాన్ మండపాక రవి మృదంగంపై విద్వాన్ సరస్వతుల హనుమంత రావు ఘటంపై వాయిద్య సహకారం అందించారు. కీ.శే జి శ్రీనివాసరావు జ్ఞాపకార్థం సతీమణి లక్ష్మదేవి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది.ముందు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తి తాతారెడ్డి (తాతన్న) జ్యోతి



ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమం అనంతరం విద్వాన్ మల్లాది సూరిబాబు, బృందాన్ని లక్ష్మదేవి, ముఖ్య అతిథి సత్తి తాతారెడ్డి (తాతన్న) సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తమలంపూడి చిన ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీ మోహన్ బాలకృష్ణారెడ్డి, నల్లమిల్లి మునేశ్వర రెడ్డి, సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లికి నూతన సంవత్సర అభినందనల వెలువ...

**- కూకట్పల్లి నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నూతన సంవత్సరం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్పల్లి ప్రాంతానికి చెందిన రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకురాలు దేశబత్తుల సుధారవి, కోటేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారుడు సునీల్ రెడ్డి, యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్, బాలానగర్ డివిజన్ నాయకులు నరేందర్ గౌడ్, ప్రదీప్ రెడ్డి తదితరులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు వారందరికీ



హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, 2026 సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే పార్టీ బలోపేతానికి నాయకులు,



కార్యకర్తలు ఐక్యతతో ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ జాగృతి పార్టీ కై అధ్యాయన కమిటీ

**-ఔట్ సోర్సింగ్ , ఉద్యోగుల సమస్యల పైన అధ్యయనం కొరకు వేసిన కమిటీ**

**సభ్యుడిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ (తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి)**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
తెలంగాణ జాగృతి తెలంగాణ లో నూతన ప్రాంతీయ పార్టీగా ఏర్పాటు చేయబోతుండటం ఖాయం గా కనిపిస్తుంది పార్టీ ఏర్పాటుకోసం జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ప్రజలనుండే పార్టీకి కావాల్సిన అన్ని విషయాలను గ్రహించడం కోసం సుమారు ముప్పై అంశాలతో కూడిన కమిటీలను వేశారు అందులో ప్రధానంగా జాగృతికి కవిత కి ఆది నుండి బలంగా ఉన్న బహుజన నాయకుడు విద్యావంతుడు కవిత కు అత్యంత అనునియుడు అయినా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ని తెలంగాణ రాష్ట్రము లో ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వెతలు ,వారి బాధలు జీత బత్యాలు, ఉద్యగా భద్రత, ఆరోగ్యం, ఇన్సూరెన్స్ ఇలా అనేక అంశాల తో అధ్యయనం చేయనున్నారు దానికి సారధిగా కాంత్ గౌడ్ ని కల్వకుంట్ల కవిత ఎంపిక చేశారు అనుబందంగా పనిచేయటానికి ఈ కమిటీలో ఐదా ప్రశాంత్, వీరన్న కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ఐలి కవిత వీరిని ప్రకటించారు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల సాధన ధ్యేయంగా తెలంగాణ జాగృతి భవిష్యత్ కార్యాచరణ మ్యానిఫెస్టో ఉండే విధంగా వీరు పని చేయనున్నారు.

# ప్రాణం ఉన్న ప్రతి ఒక్కరి జీవితంలో ప్రయాణం తప్పదు

**- వాహనాలు నడిపే వారేకాదు ప్రతి వ్యక్తి రోడ్డు భద్రతపై అవగాహణ ఉండాలి**
**- జిల్లా న్యాయ సేవల సంస్థ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు**






**తెలుగు వెలుగు: వికారాబాద్ ప్రతినిధి, జనవరిబీ8,**
ప్రాణం ఉండి కదలాడే ప్రతి ఒక్కరి జీవితంలో ఎదో ఒక సమయంలో ప్రయాణం తప్పదు, ప్రయాణంలో చిన్న, పెద్దదో వాహనాలు నడిపే వారేకాదు, కాలినడకన వెళ్ళేటప్పుడు కూడాను అప్రమతంగా ఉండాలని, ప్రతి వ్యక్తి రోడ్డు భద్రతపై అవగాహణ ఉంటే మంచిదని జిల్లా న్యాయ సేవల సంస్థ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు సూచించారు.వికారాబాద్ జిల్లా న్యాయ సేవల సంస్థ, వికారాబాద్ ఆధ్వర్యంలో వికారాబాద్‌లోని కేజీబీవీ స్కూల్ నందు విద్యార్థుల కు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎం. వెంకటేశ్వర్లు, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ టి ఏ చట్టం, ట్రాఫిక్ నియమాల గురించి విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. రోడ్డు భద్రత పాటించడం వల్ల ప్రమాదాలు తగ్గి ప్రాణాలు రక్షంచబడతాయని తెలిపారు. అదేవిధంగా బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో చట్టం, వరకట్న నిషేధ చట్టం అంశాలను పిల్లలకు సులభమైన భాషలో వివరించి, తమ హక్కులు మరియు చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పించారు. అనంతరం టి. వెంకటేశ్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవల సంస్థ అందించే ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్ సేవలు తదితర కార్యక్రమాల గురించి వివరించారు. న్యాయ సహాయం అవసరమైన వారు టోల్ ఫ్రీ నంబర్ 15100 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. తదుపరి ఎం. శ్రీనివాస్ , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షమ చట్టం, తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ చట్టం అంశాలను వివరించి, సమాజంలో వృద్ధుల పట్ల ఉండవలసిన బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి స్వరూప మాట్లాడుతూ పిల్లలు ఎదుర్కొనే వివిధ సమస్యల పై దృష్టి సారించి, అవసరమైన సందర్భాల్లో న్యాయ సహాయం ఎలా పొందాలో మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొని సహకారం అందించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని న్యాయ అవగాహన, రోడ్ సేఫ్టీపై విలువైన సమాచారం పొందారు. ఈ కార్యక్రమం చివరగా విద్యార్థులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, చట్టాలపై అవగాహన కలిగిన బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

# హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన

**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించిన ఉ హుజురాబాద్ ఎంవీఐ కంచి వేణు**






**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్: జనవరి 8**
రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి (ఎంవీఐ) కంచి వేణు పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలుఉ2026 (నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్) సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ తప్పక పెట్టుకోవాలని స్పష్టం చేశారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వంటి భద్రతా చర్యలు పాటిస్తే ప్రమాదాల తీవ్రతను చాలా వరకు తగ్గించవచ్చని, అనేక అమూల్యమైన ప్రాణాలను రక్షంచగలవని తెలిపారు. రహదారిపై ప్రయాణించే ప్రతి వ్యక్తి జీవితం విలువైనదేనని, తన జీవితం మాత్రమే కాదూ ఎదుటివారి ప్రాణాలు కూడా తన చేతుల్లోనే ఉన్నాయని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలన్నారు.
అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి అలవాట్లే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను పూర్తిగా మానుకోవాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, లైసెన్స్ కలిగి ఉండడం, వాహనాల పత్రాలు సక్రమంగా ఉంచుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందించడం, సురక్షత డ్రైవింగ్ సంస్కృతిని అలవర్చడమేనని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వాహనదారులతో పాటు విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రత నినాదాలతో ర్యాలీ నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువతలో మార్పు తీసుకువచ్చి, వారి ద్వారా సమాజంలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.
కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు చేయిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను జీవిత భాగంగా మార్చుకోవాలని సూచించారు. రహదారిపై ప్రయాణించే వారు, ఎదురుగా వచ్చే వ్యక్తులు, వాహనదారులు అందరూ సమానంగా ముఖ్యమన్న విషయాన్ని పదే పదే గుర్తుంచుకోవాలన్నారు.
ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో తస్మా నాయకులు తిరుపతి రెడ్డి, రవాణా శాఖ సిబ్బంది, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ కత్తులు నాగరాజు, బుర్ర సురేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జమ్మికుంట మండలంలో పోలీసుల విస్తృత కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**- అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం**
**- 8 ట్రాక్టర్లు పట్టివేత ఉ హెచ్చరికలతో ప్రజల్లో భద్రతా భరోసా**



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 8**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ కార్యకలాపాల నియంత్రణ, ప్రజలతో పోలీసుల మధ్య నమ్మకం పెంపొందించడమే లక్ష్యంగా హుజురాబాద్ పోలీస్ డివిజన్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఏసీపీ మాధవి స్వయంగా నాయకత్వం వహించగా, జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మనారాయణ, జమ్మికుంట ఎస్సై ఎం. నాగరాజు, హుజురాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్, సైదాపూర్ ఎస్‌ఐ, ఇల్లందకుంట ఎస్‌ఐ క్రాంతికుమార్, టీజీఎస్పీ దళం, సివిల్ పోలీసు బలగాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
గ్రామాల్లో పోలీసుల పర్యటన
మండల పరిధిలోని గండ్రపల్లి, తనుగుల, వావిలాల, విలాసాగర్ గ్రామాల్లో పోలీసులు కాలినడకన పర్యటించి ప్రజలతో నేరుగా ముఖాముఖీ సమావేశమయ్యారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అక్రమ ఇసుక రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, యువతపై పడుతున్న ప్రతికూల ప్రభావం, రోడ్డు భద్రత, మహిళలుఉవృద్ధుల భద్రత అంశాలపై గ్రామస్థులతో విస్తృతంగా చర్చించారు.
పోలీసులు గ్రామాల్లో తిరుగుతూ సందేహాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేకంగా నిఘా పెట్టారు. గ్రామాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.
అక్రమ ఇసుక రవాణాపై దాడులు
కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 3 ఇసుకతో నిండిన ట్రాక్టర్లు, అలాగే అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న 5 ఖాళీ ట్రాక్టర్లు మొత్తం 8 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు.
ఇసుక మాఫియా గ్రామీణ ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం రావడంతో, పోలీసులు అప్రమత్తమై ఈ దాడులు నిర్వహించారు. పట్టుబడిన ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి, సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసే ప్రక్రియ చేపట్టారు.
ఏసీపీ మాధవి స్పష్టమైన హెచ్చరిక
ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ,
"ప్రభుత్వ ఆస్తుల దోపిడీ, అక్రమ ఇసుక రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై సున్నా సహనం (ఓవతీశీ ూశీశ్రీవతీఆఅవఎ ) విధానం అమలు చేస్తాం. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షంచం" అని హెచ్చరించారు.
ప్రజలకు పోలీసుల భరోసా
గ్రామ ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే నేర రహిత సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.
నిరంతర పర్యవేక్షణ
జమ్మికుంట మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా, మద్యం అక్రమ విక్రయాలు, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తామని, అవసరమైతే ఆకస్మిక తనిఖీలు చేపడతామని పోలీస్ అధికారులు తెలిపారు.

# వేడుకగా అయ్యప్పస్వామి ఇరుముడి పూజ





**తెలుగు వెలుగు, హైదరాబాద్, జనవరి 08:**

**జవంతీశ్వరన్ అయ్యప్ప సేవాసంఘం ఆధ్వర్యంలో గురువారం**
కాచిగూడలోని తుల్జాభవన్ లో శ్రీ అయ్యప్పస్వామి మహాపడిపూజ, ఇరుముడి కార్యక్రమం వేడుకగా జరిగింది. అయ్యప్ప స్వామి మాలాధారులు శబరిమలలోని స్వామి సన్నిదికి వెళ్ళడానికి అయ్యప్పస్వామి పూజలు చేసి ఇరుముడి కట్టుకుని బయలుదేరి వెళ్లారు. వంద మందికిపైగా అయ్యప్ప స్వాములు, భక్తులు తుల్జాభవన్ నుంచి శబరిమలకు వెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. బోసు గురుస్వామి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజలో రంగారావు గురుస్వామి, ప్రదీప్ కుమార్ గురుస్వామి, యాదగిరి గురుస్వామి, రఘువీర్ గురుస్వామి, రాజేందర్ కుమార్, లక్ష్మకాంతరావు, ప్రవీణ్ కుమార్, విజయ్కుమార్, సుబ్రహ్మణ్యం స్వామి, బాలాజీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో, వీడియో గ్రాఫర్స్, ఏకగ్రీవంగా మోహన్ కుమార్, ఎన్నుకోవడం జరిగింది,



**తెలుగు వెలుగు, బంట్వారం, జనవరి 08:**
బంట్వారం మండల ఫోటో ఢ వీడియో గ్రాఫర్స్ సంక్షమ సంఘం కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా మోహన్ కుమార్ గ అధ్యక్షడిగా ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్షడిగా అక్తర్ ఖాన్, కార్యదర్శిగా శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించారు.
ఉపకార్యదర్శులుగా శ్రీనివాస్, కృష్ణకాంతి, సలహాదారులుగా రఘు, ప్రకాష్ నియమితులయ్యారు. సోషల్ మీడియా బాధ్యతలు శ్రీకాంత్, నరేశ్, నర్సింలు, శామ్, రాధకృష్ణకు అప్పగించారు.
ఈ సందర్భంగా మోహన్ కుమార్ మాట్లాడుతూ, "ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫిక్ కౌన్సిల్ 1991 నుంచి ప్రతి ఆగస్టు 19న ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుతోంది. భారతదేశంలో ఫొటోగ్రఫీ చరిత్ర 1840లోనే ప్రారంభమైంది. కలకత్తాలో మొదటి ఫొటోగ్రఫీ స్టూడియో స్థాపించబడింది. 1854లో బాంబేలో ఫొటోగ్రాఫిక్ సొసైటీ ఏర్పడింది. 1877 నుంచి ఫొటోగ్రఫీ సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది" అని తెలిపారు.
నూతన కార్యవర్గాన్ని శాలువలతో సన్మానించారు.

# నేడు వేములవాడ లో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**-విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక-2 చైర్ పర్సన్ నారాయణ**
**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
నేడు వేములవాడ పట్టణంలోని మల్లారం రోడ్డు రాజశ్రీ ఫంక్షన్ హాల్ లో వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో వున్న వేములవాడ పట్టణం, వేములవాడ రూరల్, చందుర్తి, రుద్రంగి మండలాలకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ (సెస్) వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక-2 నిజమాబాద్, ఛైర్ పర్సన్ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నెల 9న శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించడం జరుగుతుందని, విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో వినియోగదారులు హాజరై వారి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని నారాయణ సూచించారు.

# శివరాత్రిలోగా జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రానున్న శివరాత్రిలోగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రూ. 3 కోట్ల 10 లక్షలతో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు కొనసాగుతుండగా, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. జంక్షన్ సుందరీకరణ, గ్రీనరీ, డివైడర్ల ఏర్పాటు, విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్ల పనులు కొనసాగిస్తున్నారు. ఆయా పనులను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, రానున్న శివరాత్రి వేడుకలకు సిద్ధం చేసి అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ డీవైఈఈ వాణి, ఏఈ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# అత్యంత గోప్ప పథకం కళ్యాణ లక్ష్మ పథకం



» నిరుపేద తల్లిదండ్రులకు వరం కళ్యాణ లక్ష్మ పథకం

» పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి రాష్ట్ర ప్రభుత్వం లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8

నిరుపేద కుటుంబానికి కళ్యాణ లక్ష్మ/షాది ముబారక్ పథకం గొప్ప వరం లాంటిదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం జఫర్ గడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో.. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మ, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జఫర్ గడ్, ఐనవోలు మండలాలకు సంబందించిన 77 మంది కళ్యాణ లక్ష్మ లబ్ధిదారులకు రూ. 77 లక్షల 08 వేల 932 రూపాయల విలువగల చెక్కులను, 30 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 10లక్షల 52వేల 500 రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. అలాగే స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబందించిన 66మంది కళ్యాణ లక్ష్మ లబ్ధిదారులకు రూ. 66 లక్షల 07వేల 656 రూపాయల విలువగల చెక్కులను 22మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 11లక్షల 18వేల 500 రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో ఎక్కడా అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా సంక్షమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కల్యాణ లక్ష్మ లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న రెండు నెలలో చెక్కులు అందజేస్తున్నామని, ఇందుకు ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా డబ్బులు అడిగితే తనకు చెప్పాలని సూచించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షమ పథకాలను అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ నిలుస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణి, నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే జనగామ జిల్లా మొదటి స్థానంలో ఉందని అందుకు కారణం మన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గమే నని తెలిపారు. నియోజకవర్గంలో 93% ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టమని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కొంత మంది హౌలాగాళ్ళు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నిస్సిగ్గుగా మాట్లాడటం వాళ్లకు అలవాటైందని అన్నారు. ఒకాయన నేనే 100 పడకల అస్పత్రి తెచ్చాను అంటాడు. మళ్ళీ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కాకుండా అడ్డుపడ్డానని అంటాడు. ఇలా మాట్లాడే వాళ్లకు చదువు వస్తుందా, బుద్ది జ్ఞానం ఏమైనా ఉన్నాయా అని దుయ్యబట్టారు. జనవరి 2024తర్వాత వచ్చిన జీవోల ఆధారంగానే నియోజకవర్గానికి మంజూరు అయిన అభివృద్ధి పనుల వివరాలను జీవో కాపీలతో సహా మీడియా ముందు, ప్రజల ముందు పెట్టానని స్పష్టం చేశారు. అయిన కూడా ఇలా మాట్లాడే వారిని ఏమనాలో నాకు అర్థం కావడం లేదని తెలిపారు. నాకున్న ఏకైక లక్ష్యం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రగతి, ప్రజల సంక్షమం మాత్రమేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, తహసీల్దార్లు, సర్పంచులు,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8

హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రానికి చెందిన వరంగల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరగంటి మోహన్ తల్లి నకరగంటి రాంబాబు అనారోగ్యంతో మృతి చెందగా.., గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఉడుతగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జన్నపురెడ్డి చంద్రరెడ్డి సతీమణి జన్నపురెడ్డి రమాదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే నాగరాజు వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి గోదావరి జలాలు అందివ్వడమే నా లక్ష్యం







» అధికారులు సమస్యలు పరిష్కరిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8

కడియం శ్రీహరి ద్వారానే దేవాదుల ప్రాజెక్టు వచ్చింది.... కడియం శ్రీహరి ద్వారానే ప్రతీ ఎకరానికి గోదావరి నీళ్లు వచ్చాయి అని ప్రజలు గుర్తుంచుకోవాలి అనే సంకల్పంతోనే దేవాదుల ప్రాజెక్టు ఫెజ్ -3 ప్యాకేజీ -6 పనులు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నానని, ప్రతి గ్రామానికి గోదావరి జలాలు అందించడమే తన లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం జఫర్ గడ్ మండలం సాగరం గ్రామ సమీపంలో చేపట్టిన దేవాదుల ప్రాజెక్ట్ ఫెజ్ -3, ప్యాకేజి - 6పనులను నీటి పారుదల, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువల నిర్మాణ పనులను క్షత్ర స్థాయిలో పరిశీలించి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. 2003-04 లో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు రూపొందించిన ఈ ప్రాజెక్టు ప్రస్తుతం సవరించిన అంచనాలతో రూ. 18వేల 400 కోట్లకు పెరిగిందని అన్నారు. ఒకప్పుడు కరువు ప్రాంతంగా ఉన్న జనగామ ప్రాంతం నేడు దేవాదుల ప్రాజెక్టుతో రాష్ట్రంలోనే అత్యధిక వరిధాన్యం పండిస్తున్న ప్రాంతంగా నిలిచిందని వెల్లడించారు. దేవాదుల ప్రాజెక్టు ఫెజ్-3, ప్యాకేజీ-6 పనులను 2027జూన్ నాటికీ పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఇందుకు రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సహకారం కావాలని కోరారు. రైతులు సహకరిస్తేనే పనులు త్వరితగతిన పూర్తి చేయగలుగుతామని తెలిపారు. ఒక్క జఫర్ మండలం లోనే ప్యాకేజి-6ద్వారా 10వేల ఎకరాలకు సాగు నీరు అందనుందని అన్నారు. దంసా కాలువ, బంజరు మాటు, బొల్ల మత్తడి ని మారమ్మత్తు చేయాలని నీటి పారుదల అధికారులకు సూచించారు. దంసా చెరువు, జఫర్ గడ్ చెరువులను మారమ్మత్తు చేసి నష్కల్ నుండి పాలకుర్తి ప్రధాన కాలువ ఓటి ఏర్పాటు చేసి దంసా చెరువు, జఫర్ గడ్ చెరువులను నింపి 365 రోజులు నీళ్లు ఉండే విధంగా చేయాలని వివరించారు. రైతుల భూ సమస్యల పరిష్కారానికి త్వరలోనే జఫర్ గడ్ మండల కేంద్రంలో రెవెన్యూ, నీటిపారుదల అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. రెవెన్యూ అధికారులు గ్రామాల వారీగా ఉన్న భూ సమస్యలపై రిపోర్ట్ తయారు చేయాలని ఆదేశించారు. రైతులు కాలువల నిర్మాణానికి సహకరించాలని అలాగే అధికారులు ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే వాటిని పరిష్కరించి పనులు పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించడమే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్నాని, లక్ష్యం నెరవేరాలంటే మనందరం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ సిఈ సుధీర్, ఎస్ఈ సీతారాం, ఈఈ మంగీలాల్, డీఈలు, ఏఈలు, తహసీల్దార్, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ బాధితులను ఆదుకోవాలి

» ఎమర్జెన్సీ కాలంలో పనిచేసిన స్వాతంత్ర సమర యోధులను కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి

» బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు వినతి పత్రం అందజేత





తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8

ఎమర్జెన్సీ కాలంలో పనిచేసిన స్వాతంత్ర సమర యోధులను కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని భారతీయ సురక్ష సమితి జిల్లా అధ్యక్షులు చిట్టి మల్ల శ్యామ్ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు గురువారం హనుమకొండ బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం చిట్టిమల్ల శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ 1975వ సంవత్సరంలో ఎమర్జెన్సీ ని విధించి ప్రజాస్వామ్యాన్ని కూల్చిన సందర్భంగా జయప్రకాశ్ నారాయణ ఆధ్వర్యంలో దేశం మొత్తం మీద ఒక ప్రత్యేక మైనటువంటి ఉద్యమం జరిగిందని, రెండవ స్వాతంత్ర సంగ్రామంగా భావించేటువంటి ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటం విస్తృతంగా జరిగిందన్నారు.ఆ సందర్భంగా దాదాపు లక్షల మంది ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడ్డారు. అలాంటి సందర్భంలో వరంగల్ జిల్లాలో కూడా అనేక మంది కార్యకర్తలు జైలు పాలయ్యారు, ప్రత్యేకంగా తయారు చేసినటువంటి చట్టాలు ఏవైతే ఉన్నాయో మెయింటెనెన్స్ ఆఫ్ ఇంటర్నల్ సెక్యూరిటీ(మీసా) అని పెట్టి అందరినీ జైల్లో తోసి, ప్రజాస్వామాన్ని హత్య పడిందన్నారు. ఆ సందర్భంగా ఇక్కడ పోరాట యోధులకు ప్రభుత్వపరంగా గుర్తింపు కావాలని చెప్పి దాన్ని రెండవ స్వాతంత్ర సంగ్రామంగా గుర్తించాలని చెప్పి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించాలని ఉద్దేశంతోనే ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా కొన్ని బిజెపి పాలిత ప్రాంతాలలో స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించిందని, తెలంగాణ ప్రాంతంలో కూడా తమను గుర్తించి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాద కృష్ణరావు, సభ్యులు భయ్యా సారయ్య, డోలి సత్యనారాయణ, చంద్రయ్య, ఎండి. జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత పోలీసు అధికారుల సేవలు చిరస్మరణీయం

» ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షమ సంఘం నూతన సంవత్సరఉ2026 డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు, చైర్మన్ జంగా





తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8

సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం జీవితాంతం అంకితభావంతో సేవలందించిన విశ్రాంత పోలీసు అధికారుల సేవలు చిరస్మరణీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే .ఆర్ నాగరాజు, రాష్ట్ర ఆయిల్ ఫీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంక్షమ సంఘం నూతన సంవత్సరఉ2026 డైరీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, రాష్ట్ర ఆయిల్ ఫీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆవిష్కరించారు. తొలుత మరణించిన పోలీస్ అధికారులు 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పోలీస్ సంక్షమ సంఘం సభ్యులకు హెల్త్ కార్డ్స్ పంపిణీ చేసి డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రజల భద్రతకే ప్రథమ ప్రాధాన్యం ఇచ్చిన పోలీసు అధికారులు సమాజానికి ఆదర్శమని ప్రశంసించారు. విశ్రాంతి అనంతరం కూడా సంఘాల ద్వారా ఐక్యంగా ఉంటూ సంక్షమ కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు.

అలాగే, నూతన సంవత్సరంఉ2026 విశ్రాంత పోలీసు అధికారులందరికీ ఆరోగ్యం, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు అందించాలని ఆకాంక్షంచారు. విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షమ సంఘానికి 5 లక్షలు విరాళం అందజేస్తాను అన్నారు. అదే విధంగా సంఘానికి భవన స్థలం కోసం స్థానిక ఎమ్మెల్యేతో కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. మీ అంతా నా కుటుంబ సభ్యులు మీకు ఏ అవసరాలు ఉన్నా నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంక్షమ సంఘం అధ్యక్షుడు సంజీవ రెడ్డి, సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద కాలువల పునరుద్ధరణపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద కాలువల పునరుద్ధరణపై మేయర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. గ్రేటర్ వరంగల్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు పూర్తి స్థాయి డీపీఆర్ (డి పి ఆర్) సిద్ధం చేయాలని సూచించారు. నగరం చుట్టూ ఉన్న ఓఆర్ఆర్, చెరువులను పరిగణలోకి తీసుకుని వరద కాలువల డీపీఆర్ రూపొందించాలని అన్నారు. చిన్న వర్షానికే ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నాలాల నిర్మాణం చేపట్టాలని సూచించారు. వరద నీరు బయటకు వెళ్లే మార్గాలను సక్రమంగా గుర్తిస్తే నగరంలోని కాలనీలు ముంపు సమస్య నుంచి విముక్తి పొందుతాయని పేర్కొన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పాటు నాలాల నిర్మాణం సమాంతరంగా చేపట్టాలని, ఇందుకు అవసరమైన నిధులను ముఖ్యమంత్రి ని ప్రత్యేకంగా కోరుతూ మంజూరు చేయించుకుంటామని తెలిపారు. నగర ప్రజలకు వరద ముంపు కలగకుండా చేయడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని అన్నారు. అలాగే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, ఈ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, స్థల సేకరణ వంటి అంశాలను క్షణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హనుమకొండలో రహదారి భద్రత వారోత్సవాల ర్యాలీ





తెలుగు వెలుగు ప్రతినిధి, వరంగల్ జనవరి 8

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలను అనుసరించి మొదటి అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తిం -కం-చైర్మన్, న్యాయ సేవాధికార సంస్థ, హనుమకొండ బి. అపర్ణాదేవి రహదారి భద్రత వారోత్సవాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ రోజుల్లో అందరికి వాహనాలు అందుబాటులో ఉన్నాయని, అందరు కూడా భద్రత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. వాహన చోదకులు సురక్షతమైన బెల్ట్స్, సురక్షత దూరాలు పాటించి వాహనం నడపాలని తెలిపారు. గత సంవత్సరం దేశం మొత్తంలో 4.5 కోట్ల రోడ్డు ప్రమాదాలు జరిగాయని, కొంత భద్రత ప్రమాణాలు పాటిస్తే ఇవి నిర్మూలించా గలుగుతామని తెలిపారు. వాహన చోదకులు డ్రైవింగ్ చేసేప్పుడు మొబైల్ ఫోన్ వాడవొద్దని, అతి వేగం ప్రాణానికి హాని అని తెలిపారు. వాహన చోదకులకు ప్రతి ఒక్కరికి భద్రత ప్రమాణాల అవగాహనా కోసం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందుకోసం సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ జి. రామలింగం, ప్రధాన సీనియర్ సివిల్ న్యాయమూర్తి -కం-కార్యదర్శి, న్యాయ సేవాధికార సంస్థ, హనుమకొండ, శ్రీమతి ఎన్,శాంతి సోని, ప్రధాన జూనియర్ సివిల్ న్యాయమూర్తి, సిహెచ్ . శ్రావణ స్వాతి, మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి, బి.అనూష, రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి, ప్రియాంక సిరిసిల్ల, మూడవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి, పి. సత్యనారాయణ, అధ్యక్షులు-హనుమకొండ బార్ అసోసియేషన్, న్యాయ వాదులు, న్యాయ సిబ్బంది, జి. వేణుగోపాల్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్-హనుమకొండ, . సత్యనారాయణ, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ ట్రాఫిక్ పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శుక్రవారం జనవరి 9, 2026

# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్

- ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అజీజ్ ఖాన్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8**
గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్ అన్నారు. సీఎం కప్ 2025 రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ గురువారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం ఎదుట ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అజీజ్ ఖాన్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఔత్సాయిక క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో హనుమకొండ జిల్లాలోని ప్రతి గ్రామంలో క్రీడల పై అవేర్నెస్ పెంచేందుకు సీఎం కప్ ర్యాలీ నిర్వహిస్తున్నామని



తెలిపారు. అడిషనల్ కలెక్టర్ రవి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించే ఎందుకే సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నారు. హనుమకొండ యువజన క్రీడా అధికారి గుగులోత్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సీఎం కప్ టార్చ్ ర్యాలీ రెండు రోజులపాటు హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాలలో నిర్వహిస్తున్నమని చెప్పారు. మొదటి రోజు జీఎన్ఎస్ స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీ పబ్లిక్ గార్డెన్ అదాలత్, హంటర్ రోడ్డు, నాయుడు పెట్రోల్ పంప్, మామునూర్, వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్, ఐనవోలు ఆర్చ్ నుండి జడ్.పి.హెచ్.ఎస్ పున్నేలు, ఐనవోలు, వెంకటాపూర్, వనమాల కనపర్తి, తరాలపల్లి, రాంపేట కడిపికొండ, జిహెచ్ఎస్ కాజీపేట, మడికొండ, ధర్మసాగర్, జానకిపురం, మల్లికుదుర్ల, సోడషపల్లి, వేలేరు, కొత్తకొండ, ముల్కనూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, హసన్ పర్తి మీదుగా జేఎన్ఎస్ కు చేరుకుంటుందని తెలిపారు. అదేవిధంగా ఈ నెల
9 వ తేదీన కమలాపూర్ మండలం అంబాల, గూడూరు, లక్ష్మపూర్, శనిగరం, నడికూడ, పరకాల, కామారెడ్డి పల్లి, శాయంపేట, ఆరేపల్లి, తిరుమలగిరి ఆత్మకూరు, గూడెప్పాడ్, ఊరుగొండ, ఒగ్లాపూర్, దామెర, ఆరేపల్లి ములుగు రోడ్డు మీదుగా టార్చ్ ర్యాలీ తిరిగి హనుమకొండ లోని జె ఎన్ ఎస్ కు చేరుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనం కలెక్టర్ రవి, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వరద రాజేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

# సేవాభావమే నిజమైన విజయానికి మార్గం

- నరహరి ఐఏఎస్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8**
వీణవంక మండలం వాలభాపూర్ గ్రామానికి చెందిన ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గుణ సాగర్ భోపాల్ లో ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్‌ను తన నివాసం లో మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరహరి ఐఏఎస్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి పేదవాడికి పెద్దన్నలా నిలబడి సేవ చేయాల్సిన బాధ్యత మనందరిదేనని అన్నారు. అలా పనిచేసినప్పుడే మన లక్ష్యలు, ఆశయాలు సాకారమవుతాయని స్పష్టం చేశారు. పేదల అభ్యున్నతి కోసం ఆలయ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

# వాహనదారులంతా హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి

- జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా బైక్ ర్యాలీ
- ఉ హుజూరాబాద్ ఎంవీఐ కంచి వేణు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8**
రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని హుజూరాబాద్ వాహనాల తనిఖీ అధికారి (ఎంవీఐ) కంచి వేణు సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం (నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్)ఉ2026 సందర్భంగా హుజూరాబాద్‌లో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్



ధరించాలన్నారు. అలాగే నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అలవాట్లు ప్రాణాపాయానికి దారితీస్తాయని హెచ్చరించారు. ప్రతి వాహనదారునికి తన ప్రాణాలు ఎంత ముఖ్యమో, ఎదురుగా వచ్చే వ్యక్తి ప్రాణాలు కూడా అంతే ముఖ్యమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచడం, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని హెల్మెట్ ధారణ, సీట్‌బెల్ట్ వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు చేయించి ప్రజల్లో అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో తస్మా నాయకులు తిరుపతి రెడ్డి, రవాణా శాఖ సిబ్బంది, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువ నాయకుడు హరిప్రసాద్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8**
ఇల్లంతకుంట మండలం బూజునూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు, ఎన్ఆర్ఐ



సరిగోమ్ముల హరిప్రసాద్ సేవా భావంతో ముందుకు సాగుతూ గ్రామ ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు. విదేశాల్లో స్థిరపడినా, తన మట్టి మీద ప్రేమను మరచిపోకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో ముందుండి నడుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.
గ్రామంలోని నిరుపేద కుటుంబాలు, నిరుద్యోగ యువతకు భరోసాగా నిలుస్తూ, పేద విద్యార్థులకు సైకిళ్లు, స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేసి వారి చదువుకు ప్రోత్సాహం అందిస్తున్నారు. అలాగే ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ మానవత్వానికి అర్థం చెబుతున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న హరిప్రసాద్‌ను గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. మాటలకే పరిమితం కాకుండా చేతలతో సేవ చేస్తున్న యువ నాయకుడిగా హరిప్రసాద్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని గ్రామస్తులు ఆకాంక్షస్తున్నారు.

# నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా-హైదరాబాద్ లో ప్రవేశం సాధించిన ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థిని మహిమ కీర్తన సిరంగి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8**
ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కాచిగూడా (ఎంపీసీ ఉ ద్వితీయ సంవత్సరం) విద్యార్థిని మహిమ కీర్తన సిరంగి సీఎల్ఏటి - 2026 లో అద్భుత ర్యాంకు సాధించి, దేశంలోని ప్రతిష్ఠాత్మక న్యాయ విద్యాసంస్థ అయిన హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా లో ప్రవేశం పొందింది. 7వ తేదీన విడుదల చేసిన మొదటి విడత సీట్ అలాట్మెంట్ ప్రక్రియ లో కీర్తనకు సీట్ అలాట్ అయ్యింది. మహిమ కీర్తన సిరంగి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 435 మార్కులు సాధించి తన విద్యా ప్రతిభను చాటుకుంది. చదువులతో పాటు క్రీడల్లోనూ ఆమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో జాతీయ స్థాయి క్రీడాకారిణిగా, అలాగే స్కూల్ గేమ్స్‌లో తెలంగాణ అండర్-



19 చాంపియన్‌గా ఆమె గుర్తింపు పొందింది. తమ కుమార్తెను ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేర్పించడంలో కళాశాల అధ్యాపకులపై పూర్తి నమ్మకం ఉంచామని తల్లిదండ్రులు తెలిపారు. విద్యా, క్రీడా రంగాల్లో విద్యార్థులకు సమగ్ర సహకారం అందించిన కాచిగూడా ప్రభుత్వ జూనియర్ కాలేజీ బోధన, బోధనేతర సిబ్బంది మహిమ విజయానికి ముఖ్య కారణమయ్యారని పేర్కొన్నారు. కీర్తన తల్లితండ్రులు ఇద్దరు ప్రభుత్వ అధికారులుగా పనిచేస్తూ కుమార్తెను ప్రభుత్వ కళాశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. కీర్తన తండ్రి ప్రవీణ్ సిరంగి రక్షణ శాఖ లో అధికారి గా సేవలందిస్తున్నారు. తల్లి వై.ఎస్ . స్వర్ణ లత గతంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కాచిగూడా ప్రిన్సిపల్‌గా పనిచేయగా, ప్రస్తుతం వికారాబాద్ జిల్లా మార్పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు.
కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. చిరంజీవి, కళాశాల మొత్తం బోధన మరియు బోధనేతర సిబ్బందితో కలిసి మహిమను అభినందిస్తూ, ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి దేశంలోని అగ్రశ్రేణి లా యూనివర్సిటీలో ప్రవేశం పొందడం కళాశాలకే గర్వకారణమని తెలిపారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అన్నారు.

# ఏసీబీకి చిక్కిన కేయూఎస్ఐ శ్రీకాంత్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8**



ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ ఏడాది ఏసీబీ కేసుల లో తొలి కేసు నమోదైంది. కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ రూ.15వేలు లంచం తీసుకుంటూ.. గురువారం ఏసీబీకి చిక్కాడు. పేకాట కేసులో నిందితుడి నుంచి రూ. 15 వేల నగదును పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న టిఫిన్ షాపులో తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలవేసి పట్టుకున్నారు.

# వరంగల్ మున్సిపల్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వరద కాలువల పునరుద్ధరణ పై గ్రేటర్ వరంగల్ మేయర్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, అధికారులతో ఏర్పాటు సమీక్ష సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. గ్రేటర్ వరంగల్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటుకు పూర్తి స్థాయి డిపిఆర్ సిద్ధం చేయాలని సూచించారు. నగరం చుట్టూ ఉన్న ఓఆర్ఆర్, చెరువులను దృష్టిలో పెట్టుకొని వరదలు కాలువల డిపిఆర్ తయారు చేయాలని అన్నారు. ప్రధానంగా చిన్న వర్షానికే ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి నాలల నిర్మాణం చేయాలని సూచించారు. వరద





నీరు బయటకు వెళ్లే మార్గాలను గుర్తేస్తే నగరంలోని కాలనీలు ముంపుకు గురికావని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పాటే నాలల నిర్మాణం చేపట్టాలని అందుకు అవసరం అయ్యే నిధులను ముఖ్యమంత్రి ని ప్రత్యేకంగా కోరి మంజూరు తీసుకువస్తామని తెలిపారు. నగర ప్రజలకు వరద ముంపు కలగకుండా చేయడమే ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. అలాగే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం ప్రతీ అంశాన్ని క్షణ్ణంగా పరిశీలించాలని అండర్ గ్రౌండ్ డ్రానేజి నిర్మాణానికి ఎదురయ్యే ఇబ్బందులను గుర్తించాలని అందుకు అవసరమైన స్థల సేకరణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఆర్ అండ్ బి అధికారులు, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా అయ్యప్పస్వామి ఇరుముడి పూజ

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8**
జవంతీశ్వరన్ అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం కాచిగూడలోని తుల్జాభవన్ లో శ్రీ అయ్యప్పస్వామి మహా పడిపూజ, ఇరుముడి కార్యక్రమం కనుల పండగగా జరిగింది. అయ్యప్ప స్వామి మాలాధారులు శబరిమలలోని స్వామి సన్నిదికి వెళ్ళడానికి అయ్యప్పస్వామి పూజలు చేసి ఇరుముడి కట్టుకుని బయలుదేరి వెళ్లారు. వంద మందికిపైగా అయ్యప్ప స్వాములు, భక్తులు తుల్జాభవన్ నుంచి శబరిమలకు వెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. బోసు గురుస్వామి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజలో రంగారావు గురుస్వామి, ప్రదీప్ కుమార్ గురుస్వామి, యాదగిరి గురుస్వామి, రఘువీర్ గురుస్వామి, రాజేందర్ కుమార్, లక్ష్మకాంతరావు, ప్రవీణ్ కుమార్, విజయ్కుమార్, సుబ్రహ్మణ్యం స్వామి, బాలాజీ స్వామి తదితరులు పాల్గొన్నారు.





# సర్వే కి సంబంధించి అన్ని అంశాలపై లైసెన్స్ సర్వేయర్లు అవగాహన కలిగి ఉండాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8**
భూమి కొలతలకు సంబంధించి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అందుబాటులోకి వచ్చిన నూతన సర్వే మిషన్ పై లైసెన్స్ సర్వేయర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. భూమి కొలతల శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నూతన సర్వే మిషన్ తో భూమి కొలతలు ఏ విధంగా చేపట్టాలనే అంశంపై గురు, శుక్రవారాల పాటు హైదరాబాద్ లోని భూమి, కొలతల



శాఖ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్ తో ధర్మసాగర్, హసన్ పర్తి మండలాలకు సంబంధించిన లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే చేసే పాత, నూతన మిషన్ల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నూతన మిషన్ తో సర్వే చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. లైసెన్సుడ్ సర్వేయర్లు భూములకు సంబంధించిన ఖచ్చితమైన కొలతలు తీసుకోవాలన్నారు. భూముల సర్వేకు సంబంధించిన అన్ని అంశాల పైన తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. నూతన సర్వే మిషన్ లోని అంశాలు (ఫీచర్స్) అన్నింటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా భూమి కొలతల అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్. శ్రీనివాసులు, డిప్యూటీ ఇన్స్పెక్టర్లు సారంగపాణి, రాజనర్సింహ, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.
15

# పోర్నోగ్రఫీ చూసినా, షేర్ చేసినా జైలుకే!

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 8**
చైల్డ్ పోర్నోగ్రఫీ చూసే వారిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ట్రేస్ చేస్తోంది. అట్టి వీడియోలను చూస్తూ, షేర్ చేస్తున్న ఓ వ్యక్తిని ఖమ్మం పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. నేషనల్ సెంటర్ ఆఫ్ మిస్సింగ్ అండ్ ఎక్స్ ప్లాయిటెడ్ చిల్డ్రన్ సంస్థ ః సైబర్ టిప్ లైన్ః ద్వారా చైల్డ్ పోర్నోగ్రఫీ బ్రౌజింగ్పై పోలీసులకు అలర్ట్స్ పంపిస్తుంటుంది. గతేడాది తెలంగాణకి 97,556 అలర్ట్స్ వచ్చాయి. 854 ఎఫ్ఐఆర్ లు నమోదవగా, ఇప్పటికే 376 మంది అరెస్టయ్యారు.



16

తెలుగు-వెలుగు

శుక్రవారం జనవరి 9, 2026

# ఎర్దనూరు చౌడమ్మ జాతరలో పాల్గొన్న జగ్గారెడ్డి!

- ⊙చౌడమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగ్గారెడ్డి
- ⊙చౌడమ్మ తల్లికి సంబంధించిన విశేషాల గురించి ఒగ్గు కళాకారులు పాడిన పాటలు విన్న జగ్గారెడ్డి



**హైదరాబాద్ జనవరి 8 తెలుగు వెలుగు**

కంది మండలం ఎర్దనూరు గ్రామంలో జరిగిన శ్రీ చౌడమ్మ తల్లి జాతర ఉత్సవంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరయ్యారు. చౌడమ్మ తల్లి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చౌడమ్మ తల్లి చరిత్ర గురించిన విశేషాలను వివరిస్తూ, ఒగ్గు కళాకారులు పాడిన పాటలను విన్నారు. ఎర్దనూరు గుట్టపైన కొలువైన దేవతామూర్తులను దర్శించుకున్నారు. చౌడమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రఘుగౌడ్, ఎర్దనూరు సర్పంచ్ పంబళ్ల జ్యోతి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబానికి కోటి 31 లక్షల చెక్కును అందజేసిన డిజిపి

**హైదరాబాద్ :జనవరి 8 తెలుగు వెలుగు**



రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ కుటుంబానికి బ్యాంక్ ఆఫ్ బరోడా ద్వారా అందాల్సిన బీమా మొత్తాన్ని డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ఆయన కార్యాలయంలో గురువారం నాడు అందజేశారు. అంబర్‌పేట సిపిఎల్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన బోయ పాండు, ఆయన భార్య గత ఏడాది మార్చి 25న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.బోయ పాండుకు బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఖాతా ఉండటంతో, ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించిన ఆయన కుటుంబ సభ్యులకు రూ.కోటి 31 లక్షల చెక్కును డిజిపి అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ బరోడా డిజిఎం కె. మురళీకృష్ణ, సలహాదారు రిటైర్డ్ బ్రిగేడియర్ ఎస్.కె. ప్రసాద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కృత్రిమ మేథకు కేరాఫ్ అడ్రెస్ గా హైదరాబాద్

- ⊙ ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్ జనవరి 8. తెలుగు వెలుగు**

కృత్రిమ మేథ సాంకేతికలో దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్ పరుగులు పెడుతోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం నాడు ఆయన హైటెక్ సిటీలో ఎయిడెన్ ఏఐ (ూాఅుసవఅ ాూ×) ఇంజనీరింగ్ కేంద్రం విస్తరణ పనులను ప్రారంభించిన సందర్భంగా ప్రసంగించారు. రెండేళ్లలో తమ ప్రభుత్వం అభివృద్ధి చేసిన ఎకో సిస్టం వల్ల ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఇవ్వాళ తెలంగాణా వైపు చూస్తున్నాయని ఆయన తెలిపారు. ఎయిడెన్ ఏఐలో ప్రస్తుతం 500 మంది నిపుణులు పనిచేస్తుండగా వచ్చే రెండేళ్లలో మరో 500 మంది ప్రతిభావంతులకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. న్యూజెర్సీలోని ప్రిన్స్ టన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ కృత్రిమ మేథలో నూతన ఆవిష్కరణల ద్వారా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఏఐని విస్తృత కార్యకలాపాలకు అభివృద్ధి చేసే సంస్థలను తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని శ్రీధర్ బాబు వివరించారు. కార్యక్రమంలో సంస్థ సిఇఒ కిరణ్ వెంట్రప్రగడ, సిఒఒ శ్రీని కమిడి, కవితా మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి

**హైదరాబాద్, 08 జనవరి , తెలుగు వెలుగు**

హైదరాబాద్ చుడీబజార్‌లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) నిల్వ చేసే గోదాంను గురువారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తనిఖీ చేశారుఈ సందర్భంగా ఈవీఎంల భద్రత కోసం అమలులో ఉన్న కట్టుదిట్టమైన భద్రతా చర్యలు, 24 గంటల నిఘా వ్యవస్థ, సరైన వెంటిలేషన్ ఏర్పాట్లు, అలాగే ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పాటిస్తున్న నిబంధనలను సమీక్షించారు.అదేవిధంగా అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు మరియు నిరంతర విద్యుత్ సరఫరా, పవర్ బ్యాకప్ వ్యవస్థలను పరిశీలించారు.

# రాజ్ కోట్ మున్సిపల్ కార్పొరేషన్ నీ సందర్శించిన జీహెచ్ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు

- ⊙ఉ అధికారులతో మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్ల భేటీ, క్షేత్ర స్థాయిలో అధ్యయనం.
- ⊙ఉ రాజ్ కోట్ నగరంలో బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం.
- ⊙ఉ ఫ్లెక్సీ లు లేని నగరంగా రాజ్ కోట్
- ⊙ఉమొక్కలకు ట్రీ గార్డ్ లు ఏర్పాటు, గృహ చెత్త సేకరణ రుసుం ప్రాపర్టీ టాక్స్ లోనే చేర్చి వసూలు చేయడం వంటి ఉత్తమ విధానాల గుర్తింపు.

**హైదరాబాద్, 08 జనవరి తెలుగు వెలుగు**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , కార్పొరేటర్లు

స్టడీ టూర్ లో భాగంగా నిన్న, ఈ రోజు (గురువారం) ఉదయం గుజరాత్ రాష్ట్రం సౌరాష్ట్ర రీజియన్ లోని రాజ్ కోట్ మున్సిపల్ కార్పొరేషన్ నీ సందర్శించారు.ఈ సందర్భంగా రాజ్ కోట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తమ మున్సిపాలిటీ పాలనా పనితీరు , అమలులో ఉన్న ఉత్తమ విధానాలను, పారిశుద్ధ్యం , ఘన వ్యర్థాల నిర్వహణ,పౌర సేవలు, ఈ ఉ గవర్నెన్స్, మొక్కల సంరక్షణ,పర్యావరణ పరిరక్షణ,అభివృద్ధి ప్రణాళికలను నగర కార్పొరేటర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జీహెచ్ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లకు వివరించారు.అనంతరం రాజ్ కోట్ నగరంలో కార్పొరేటర్లు క్షేత్రస్థాయి లో పర్యటించారు. ఉత్తమ విధానాలను పరిశీలించారు.నగరంలో ఎక్కడా ఫ్లెక్సీ లు గానీ , ఫ్లెక్సీ తో కూడిన హోర్డింగ్ కనిపించలేదు. అన్నిమొక్కల కు ట్రీ గార్డ్ ను ఏర్పాటు చేశారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా నగరంలోని అన్నివిద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు గ్రిల్ లను ఏర్పాటు చేశారు.జీహెచ్ఎంసీ లో స్వచ్ఛ ఆటోల ద్వారా ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించినందుకు యజమాని నుండి నెలకు రూ.100 వసూలు చేస్తుండగా రాజ్ కోట్ నగరంలో ప్రాపర్టీ టాక్స్ వసూలు లోనే చెత్త సేకరణ రుసుం ను చేర్చారు. సంవత్సరానికి రెసిడెన్షియల్ ఒక్కింటికి రూ.350, కమర్షియల్ అయితే రూ. 730 వసూలు చేస్తున్నారు.రాజ్ కోట్ స్టడీ టూర్ లో భాగంగా వీటినీ బెస్ట్ ప్రాక్టీసెస్ గా కార్పొరేటర్లు గుర్తించారు. ఈ అంశాల పై కార్పొరేటర్లుసమగ్ర అధ్యయనం చేశారు. ఈ బెస్ట్ ప్రాక్టీసెస్ ను గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అమలు చేసేందుకు తద్వారాప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయనున్నారు.ఇవి కాకుండా పారిశుద్ధ్యం , కార్మికుల ఫేషియల్ అటెండెన్స్ సహా మిగతా అంశాల్లో జీహెచ్ఎంసీ అనుసరిస్తున్న విధానాలే బాగున్నాయని కార్పొరేటర్ల క్షేత్ర అధ్యయనంలో తేలింది.రాజ్ కోట్ లో పర్యటన ముగిసిన వెంటనేఅహ్మదాబాద్ నగరం కు కార్పొరేట్లు చేరుకుంటారు. ఈ రోజు సాయంత్రం, రేపు అహ్మదాబాద్ నగరంలో బెస్ట్ ప్రాక్టీసెస్ పై క్షేత్ర అధ్యయనం చేస్తారు.కార్పొరేటర్లు తమ స్టడీ టూర్ పూర్తి అయ్యాక బెస్ట్ ప్రాక్టీసెస్ పై రూపొందించిన రిపోర్ట్ ను జీహెచ్ఎంసీకి సమర్పిస్తారు.

# పలువురు డీసీపీల బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్ జనవరి 8 తెలుగు వెలుగు**



పునర్వ్యవస్థీకరించిన హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ జోన్లకు నూతనంగా నియమితులైన పలువురు డీసీపీలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వీరంతా నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి పుష్పగుచ్ఛాలు అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన వారు..

చార్మినార్ జోన్: .కారే కిరణ్ ప్రభాకర్, ఐపీఎస్
రాజేంద్రనగర్ జోన్ : ఎస్.శ్రీనివాస్ ఐపిఎస్
గోల్కొండ జోన్: జి. చంద్రమోహన్
జూబ్లీహిల్స్ జోన్: ఏ. రమణారెడ్డి
శంషాబాద్ జోన్: , బి. రాజేష్

నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులను కమిషనర్ సాదరంగా ఆహ్వానించారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా సమర్థంగా పనిచేయాలని అధికారులకు ఈ సందర్భంగా సీపీ దిశానిర్దేశం చేశారు.

# చైనీస్ మాంజాపై హైదరాబాద్ పోలీసుల కొరడా - రూ. 1.24 కోట్ల విలువైన నిషేధిత మాంజా స్వాధీనం





**హైదరాబాద్ జనవరి 8 తెలుగు వెలుగు**

సంక్రాంతి పండుగ వేళ పర్యావరణానికి, పక్షులకు హాని కలిగించే నిషేధిత చైనీస్ మాంజా (నైలాన్/సింథటిక్ దారం) విక్రయాలను అరికట్టేందుకు హైదరాబాద్ నగర పోలీసులు విస్తృత చర్యలు చేపట్టారు. నగర కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో పెద్ద ఎత్తున నిషేధిత మాంజాను స్వాధీనం చేసుకున్నారు.

చైనా మాంజాపై గురువారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మాట్లాడుతూ.. "సంక్రాంతి అంటేనే పతంగుల పండుగ, ఆనందాల హేళ. అయితే, మన సంతోషం మరొకరి ప్రాణానికి ముప్పుగా పరిణమించకూడదు. పర్యావరణానికి, మనుషుల ప్రాణాలకు హాని కలిగించే 'చైనీస్ మాంజా'పై ప్రభుత్వం సంపూర్ణ నిషేధం విధించింది. నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ కొందరు గుట్టుచప్పుడు కాకుండా వీటిని విక్రయిస్తున్నారు. నగరంలో ఎవరైనా చైనా మాంజాను విక్రయించినా, గోదాముల్లో నిల్వ చేసినా, అక్రమ రవాణాకు పాల్పడినా ఉపేక్షించే ప్రసక్తే లేదు. నిబంధనలు అతిక్రమిస్తే తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తాం," అని హెచ్చరించారు.

దుకాణాల్లో తనిఖీలు ముమ్మరం చేయడంతో వ్యాపారులు ఆన్‌లైన్ బాట పట్టినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ-కామర్స్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికగా సాగే క్రయవిక్రయాలపై 24 గంటల పాటు ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ఆన్‌లైన్‌లో మాంజా కొనుగోలు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్లాస్టిక్, గాజు పెంకులు, మెటాలిక్ కోటింగ్ ఉండే ఈ మాంజా వల్ల పిల్లలకు విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి సంప్రదాయ నూలు దారాలనే ప్రోత్సహించాలని కోరారు. ఎవరైనా మాంజా విక్రయిస్తే 'డయల్ 100' లేదా వాట్సాప్ నెంబర్ 94906 16555 కి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

కేసులు మరియు స్వాధీనం వివరాలు:

నగరవ్యాప్తంగా అన్ని జోన్లలో నిర్వహించిన దాడులలో ఇప్పటివరకు మొత్తం 103 కేసులు నమోదు కాగా, 143 మంది నిందితులను అరెస్టు చేయడం జరిగింది. వీరి నుంచి రూ. 1,24,52,000 (ఒక కోటి ఇరవై నాలుగు లక్షల యాభై రెండు వేలు) విలువైన 6,226 మాంజా బాబిన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

జోన్ల వారీగా గణాంకాలను పరిశీలిస్తే.. సౌత్ వెస్ట్ జోన్ లో అత్యధికంగా 34 కేసులు నమోదు కాగా, 46 మందిని అరెస్టు చేసి, రూ. 65,30,000 విలువైన 3,265 బాబిన్లను సీజ్ చేశారు. ఆ తర్వాతి స్థానంలో సౌత్ జోన్ లో 27 కేసులు నమోదు కాగా, 35 మందిని అరెస్టు చేసి రూ. 37,22,000 విలువైన 1,861 బాబిన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్ జోన్ లో 18 కేసులు (29 అరెస్టులు, రూ. 6.02 లక్షల విలువైన 301 బాబిన్లు), సౌత్ ఈస్ట్ జోన్ లో 09 కేసులు (10 అరెస్టులు, రూ. 4.42 లక్షల విలువైన 221 బాబిన్లు) నమోదయ్యాయి. ఇక సెంట్రల్ జోన్ లో 06 కేసులు, నార్త్ జోన్ లో 05 కేసులు, వెస్ట్ జోన్ లో 04 కేసులు నమోదయ్యాయి.

ముఖ్యంగా, ఈ దాడులలో హైదరాబాద్ సిటీ టాస్క్ ఫోర్స్ కీలక పాత్ర పోషించింది. మొత్తం నమోదైన కేసుల్లో 67 కేసులు టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలోనే నమోదు కాగా, 87 మందిని అదుపులోకి తీసుకొని రూ. 68.78 లక్షల విలువైన సరుకును సీజ్ చేశారు.

"ఈ కార్యక్రమంలో అడిషనల్ సిపి (క్రైమ్స్ ఉ సిట్) ఎం. శ్రీనివాసులు, ఐపిఎస్, డిసిపిలు కారె కిరణ్ ప్రభాకర్, ఐపిఎస్, జి. చంద్రమోహన్, ఐపిఎస్, గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఐపిఎస్, అడిషనల్ డిసిపి (టాస్క్ ఫోర్స్) అందె శ్రీనివాస్ రావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులను, వారి బృంద సభ్యులను మరియు సిబ్బందిని అభినందించి, నగదు బహుమతులను అందజేశారు."

# తారకరామారావు ను కలిసిన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

**శేరిలింగంపల్లి జనవరి 8 తెలుగు వెలుగు**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు , బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామారావు గారిని నంది నగర్ లోని ఆయన నివాసం లో బోవెన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ మరియు గచ్చిబౌలి డివిజన్ ముఖ్య నాయకులతో కలిసి. గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

# నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 8, 2026:** లక్షట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేపట్టిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న పోస్టుమార్టం గది నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పోస్టుమార్టం గది నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని అవుట్ పేషంట్, ల్యాబ్, వార్డులు, పరిసరాలు,



రిజిస్టర్లను పరిశీలించారు. ఓ. పి. లో నమోదు అవుతున్న అనారోగ్య సమస్యల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికరిస్తూ సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత వాతావరణం దృష్ట్యా



అధికంగా వచ్చే జలుబు, జ్వర పీడితులకు వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 8, 2026:**

10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రం లో మంచిర్యాల జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య తో కలిసి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి వార్షిక పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 2026 మార్చ్ నెలలో 10వ తరగతి వార్షిక పరీక్షకు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి, 100 శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాల సాధన దిశగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని, 100 శాతం ఫలితాల సాధనకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులలో పురోగతికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధునిక యాంత్రికరణ ద్వారా అన్ని రంగాలలో పని సులభతరం అవుతుందని, ఈ క్రమంలో విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించి



అన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి సబ్జెక్టు పై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించేలా చదవడం, మాట్లాడటం, రాయడం తప్పనిసరిగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువులో సిలబస్ పూర్తి చేయాలని, విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 96.4 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో పూర్తి స్థాయిలో సాధించేలా అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు.

అనంతరం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హోటల్ కుందన లో మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల బాలికల సంక్షమ వసతి గృహాల వార్డెన్ లకు నిర్వహించిన 2వ రోజు శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా విద్యాధికారి



యాదయ్య తో కలిసి హాజరయ్యారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి భద్రత, భరోసా అందించాలని తెలిపారు. ప్రభుత్వం విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ క్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికల విద్యకు ప్రాముఖ్యత అందిస్తుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలలో అమలు చేయాలని తెలిపారు.

జిల్లా విద్యాధికారి, ప్రత్యేక అధికారులు బాలికా విద్యపై ప్రదర్శించిన నాటికను అందరు తిలకించారు.

ఈ కార్యక్రమంలో ఏ సి జి ఈ మల్లేశం, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు భరత్, సత్యనారాయణమూర్తి, నిర్మల్ జిల్లా సమన్వయకర్త నవీన జ్యోతి, సహాయ సమన్వయకర్త రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, మాస్టర్ ట్రైనర్ జ్యోతి, పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండల కేంద్రంలో డెవిల్ ట్రీ లపై విమర్శలు

**●తొలగించి ఉపయోగకరమైన మొక్కలు నాటాలని పర్యావరణవేత్తల డిమాండ్**

**ఎల్కతుర్తి జనవరి 08 తెలుగు వెలుగు**

ఎల్కతుర్తి మండలం కేంద్రంలో డెవిల్ ట్రీగా పిలవబడే చెట్ల శాస్త్రీయ నామం ఆల్స్టోనియా స్కోలారిస్ వీటిని స్థానికంగా ఏడు ఆకుల చెట్టుగా కూడా పిలుస్తారు. అతి తక్కువ సమయంలోనే విస్తారంగా పెరిగే ఈ చెట్లు నిత్యం పచ్చగా కనిపిస్తాయి. భూమి నుంచి తక్కువ నీటిని మాత్రమే తీసుకుంటాయి.ప్రతి సంవత్సరం అక్టోబర్ నుంచి ఫిబ్రవరి వరకు మూడు నుంచి నాలుగు దశల్లో ఈ చెట్లు పుష్పిస్తాయి. ఈ సమయంలో ఉదయం, సాయంత్రం వేళల్లో వీటి నుంచి వెలువడే దట్టమైన వాసన ప్రయాణికులు, స్థానికులను తీవ్రంగా ఇబ్బంది





పెడుతోంది. ఈ వాసన వల్ల వికారం, తలనొప్పి, శ్వాస ఇబ్బందులు వస్తున్నాయని పలువురు చెబుతున్నారు.గత కొన్నేళ్లుగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద ఈ చెట్లను పెద్ద ఎత్తున నాటారు. మొక్కలు నాటడం, గుంతలు తవ్వడం, నీళ్లు పోయడం, రాలిన ఆకులను కాల్చివేయడం వంటి పనుల్లో కూలీలు, పారిశుధ్య కార్మికుల శ్రమ వినియోగించబడుతోంది. అయితే, ఈ చెట్ల వల్ల ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం ఏమీ లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నీడ ఇవ్వకపోవడం, ఆక్సిజన్ ఉత్పత్తి పరిమితంగా ఉండడం, పండ్లు లేదా ఇతర ఉపయోగాలు లేకపోవడం వల్ల ఈ చెట్లు ప్రజావసరాలకు అనుకూలంగా లేవని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు.డెవిల్ ట్రీల స్థానంలో నీడనిచ్చే ఆక్సిజన్ అధికంగా విడుదల చేసే పండ్లు ఇచ్చే పర్యా వరణానికి అనుకూలమైన చెట్లను నాటితే ప్రజలకు నిజమైన ఉపయోగం చేకూరుతుందని వారు సూచిస్తున్నారు.ఇది అప్పటి అధికారుల నిర్ణయ లోపమా? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అన్నది స్పష్టంగా తెలియకపోయినా, ఈ చెట్లను తొలగించి అవసరమైన మొక్కలు నాటాలని పర్యావరణవేత్తలు, ప్రయాణికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# మధిరలో సీఎం కప్ టార్చ్ ర్యాలీకి ఘన స్వాగతం

**తెలుగు వెలుగు న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 08,**

రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే సీఎం కప్ – సెకండ్ ఎడిషన్ స్పోర్ట్స్ టోర్నమెంట్‌కు సంబంధించి టార్చ్ ర్యాలీకి మధిరలో ఘన స్వాగతం లభించింది. ఈ టార్చ్ ర్యాలీ ఈరోజు ఉదయం ఎర్రుపాలెం నుంచి ప్రారంభమై మధిర పట్టణం మీదుగా ఖమ్మం వైపు కొనసాగింది.మధిరలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, పాఠశాల విద్యార్థులు, పీఈటీలు, మరియు స్థానిక ప్రజలు పాల్గొని ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా యువజన



క్రీడ అధికారి టి. సునీల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ సాగింది.ఈ కార్యక్రమానికి మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ గారు, టౌన్ సీఐ రమేష్ గారు, ఎమ్మార్వో రాంబాబు గారు, ఎం.డి.ఓ వెంకటేశ్వర్లు గారు ,మండల విద్యా శాఖ అధికారి వై. ప్రభాకర్ గారు, బెజవాడ రవి గారు , ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా నెంబర్ కే క్రిస్టఫర్ గారు తదితరులు హాజరై ర్యాలీని ముందుకు నడిపించారు.అలాగే మధిర మినీ స్టేడియం ఇన్‌చార్జ్ కం అడ్మినిస్ట్రేటర్ వై. చిన్ని గారు, కబడ్డీ కోచ్ ప్రవీణ్ కుమార్, షటిల్ కోచ్ సునీల్ గారు, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పీడీ మరియు పీఈటీ , చైతన్య, వేణు, సునీల్, నరసింహారావు, అపర్ణ గార్లు లు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించారు.

# పోతిరెడ్డి పేట లో గడ్డి వాము దగ్ధం..

**తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 08**

హుజూరాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామములో మంగళవారం రోజున సాయంత్రము దేవుని చెన్నయ్య కు సంబంధించిన గడ్డివాము అగ్ని ప్రమాదానికి గురి అయినట్లు సంబంధిత బాధితుడు తెలియజేసినాడు. ఈ గడ్డివాము విలువ దాదాపు పదివేల రూపాయల వరకు ఉంటుందని, నిరుపేద



కుటుంబానికి చెందిన తాను మరల గడ్డి కొనలేని నిస్సహాయ స్థితిలో ఉన్నందున అగ్ని ప్రమాద విపత్తుకు తన గడ్డివాము గురి అయినందున తన దగ్గరనున్న గేదెలు ఆకలికి అలమటించకుండా ప్రభుత్వము తనను ఆదుకొని తన వద్దనున్న మూగజీవాలైన గేదెలను కాపాడుకొనుటకు తగిన ఆర్థిక సహాయము అందించవలనని దీనంగా వేసుకుంటున్నాడు..

# పచ్చల కట్ట సోమేశ్వరాలయం రోడ్డు విస్తరణ పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం, పాల్గొన్న ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు

**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయం రోడ్డు విస్తరణ పనుల శంకుస్థాపన ఈరోజు భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా జరిగింది. ప్రజల కట్ట సోమేశ్వరాలయం ప్రధాన అర్చకులు శ్రీ కప్పగంతుల నాగరాజు శర్మ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ఎంతో పురాతన ప్రసిద్ధి చెందిన ప్రజల కట్ట సోమేశ్వర ఆలయం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వేలాదిమంది భక్తులు దర్శించుకునే ఆలయానికి రోడ్డు సరిగా లేకపోవడం వల్ల భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఆలయ చైర్మన్ శ్రీ కొల్లూరి రాజు తెలపడంతో హెచ్ఎండియ నిధులు కేటాయించి రోడ్డు విస్తరణ పనులు



ప్రారంభిస్తున్నామని అన్నారు. ఆలయాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జి.రామలింగం,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్,బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగళ్ళపల్లి రవి కుమార్, సోమయ్య , కూర వెంకటేష్, మంగ ప్రవీణ్, దర్గాయి హరి ప్రసాద్, దేవరకొండ నరసింహ చారి, గుర్రాల శ్రీనివాస్ పెంట ప్రవీణ్,జంగిటి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు...

**●ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాలను ప్రారంభించిన భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి...**

**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

డా. ఆరుట్ల కమలాదేవి ఉ రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఉన్నత పాఠశాలల బాలబాలికల ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై జెండా ఊపి క్రీడోత్సవాలను ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌పాస్ట్‌లో గౌరవ వందనం స్వీకరించారు... ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ముద్దుబిడ్డలైన ఆరుట్ల రామచంద్రారెడ్డి ఉ డా. కమలాదేవి దంపతుల పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ స్మారక క్రీడోత్సవాల ద్వారా బాలబాలికల్లో క్రీడాస్ఫూర్తి, సంఘటిత శక్తి, వ్యూహాత్మక నైపుణ్యాలు పెంపొందిస్తూ విజయాల బాట చూపుతున్న నిర్వహణ కమిటీని అభినందించారు. ఈ మట్టిలోంచే మాణిక్యాల వంటి ప్రతిభావంతులు వెలిసేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ఆరుట్ల దంపతుల ఆశయాల బాటలో ముందుకు సాగుతూ, వారి కలలను సాకారం చేసే దిశగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆలేరు నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలల



విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ స్మారక క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు: శ్రీ కొత్త మహదేవ్ రెడ్డి , జిహెచ్ఎం జడ్.పి.హెచ్.ఎస్ ఆత్మకూర్ (యం) కన్వీనర్, ఆరుట్ల స్మారక క్రీడోత్సవాలు.తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండ్రు శోభారాణి , మాజీ మంత్రి శ్రీ మోత్కుపల్లి నర్సింహులు , శ్రీ కందుల సత్యనారాయణ ఉ జిల్లా విద్యాశాఖాధికారి, యాదాద్రి భువనగిరి జిల్లా, శ్రీ పల్లా వెంకటరెడ్డి ఉ మాజీ శాసనసభ్యులు–మునుగోడు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శ్రీ యానాల దామోదర్ రెడ్డి ఉ సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు, ఆత్మకూరు సర్పంచ్ బీసు ధనలక్ష్మ , ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ జవ్వాజి

**●మధిర శ్రీమతి రేణుక చౌదరి MP(RS)గారి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ**



**తెలుగు వెలుగు న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 08,**

మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి గారి కృషితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి సహకారంతో సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు

1, ఆగర్ల లక్ష్మ దెందుకూరు– 60000/–

జవ్వాజి ఆనందరావు చెక్కు ఇచ్చి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు వైద్య ఖర్చులకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి కృషితో పేద ప్రజలకు నిధులు మంజూరు చేయటం చాలా సంతోషకరమని తెలిపినారు.

ఈ చెక్కులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి, మరియు మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి గారికి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు పెద్దలు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు, మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్ బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొని చెక్కులు పంపిణీ చేసినారు .

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శుక్రవారం జనవరి 9, 2026

# సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య,**

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జనవరి 8, 2026:

సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖ శిక్షణ సంస్థ డా. ఎంసీఆర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ (ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి.) "రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం ఉ 2005 (ఆర్. టి. ఐ. చట్టం)"పై జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు నిర్వహించిన 2 రోజుల శిక్షణ కార్యక్రమానికి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి హాజరయ్యారు.





ఈ సందర్భంగా మంచిర్యా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి పి. చంద్రయ్య, మాట్లాడుతూ శిక్షణ ద్వారా ఉద్యోగులకు సమాచార హక్కు ( ఆర్.టి.ఐ.) చట్టం ముఖ్య ఉద్దేశాలు, చట్టంలోని ప్రధాన నిబంధనలు, మినహాయింపులు, అప్పీలు విధానం, ప్రజా సమాచార అధికారి (పి.ఐ.ఓ.), సహాయ ప్రజా సమాచార అధికారి (ఎ.పి.ఐ.ఓ.), ఫస్ట్ అప్పీలెట్ అథరిటీ (ఎఫ్.ఎ.ఎ.)ల బాధ్యతలు వంటి అంశాలపై వివరించారు. సమాచార హక్కు చట్టం ఆవిర్భావం, లక్ష్యాలు, పౌరుల హక్కులు, అభ్యర్థన దాఖలు విధానం, రుసుములు, కాలపరిమితులు, సమాచార మినహాయింపులు, వ్యక్తిగత గోప్యత – ప్రజాహిత అంశాలు, ఫస్ట్ అప్పీల్, సెకండ్ అప్పీల్ ప్రక్రియ, ఉత్తమ అమలు పద్ధతులు గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శక, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో సమాచార హక్కు చట్టం కీలక సాధనం కావడంతో, ఈ శిక్షణ ద్వారా సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలుకు అవసరమైన అవగాహన, నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యాలయంలో ఆర్.టి.ఐ. రిజిస్టర్ పకడ్బందీగా నిర్వహించాలని, తద్వారా సంబంధిత నివేదికలు తయారు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ (శిక్షకుడు) కిషన్, ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి., ఉద్యోగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజన్నపేట స్కూల్లో సంక్రాంతి సంబరాలు






తెలుగు వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 8)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట ఎం .పి .యు.పి.ఎస్ రాజన్నపేట పాఠశాలలో 8-1 -2026 గురువారం రోజున ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది

ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్లూరి బాపురెడ్డి ఉపసర్పంచ్ ఉడుగుల యాదగిరి హెచ్ ఎం శ్రీధర్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి ఎం మంజుల మరియు వార్డు సభ్యులు ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు ఊడుగుల బాబాయ్ దడెం సుమలత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ మాజీ సర్పంచ్ ముక్క శంకర్ మౌనిక వార్డ్ నెంబర్లు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# గంజాయి సాగు చేస్తే జైలు శిక్ష -జిల్లా ఎస్పీ డా. శబరీష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 8

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట పోలీస్ స్టేషన్ పరిధి నర్సింహులపేట మండలంలోని వ్యవసాయ ప్రాంతంలో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని, చట్టప్రకారం కేసు నమోదు చేసి జైలుకు తరలించడం జరిగింది.

గంజాయి అక్రమ సాగు అడ్డుకట్ట వేసేందుకు సీసీఎస్ (సీసీస్) మరియు స్పెషల్ పార్టీ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, మహబూబాబాద్ జిల్లా పరిధిలో గంజాయి అక్రమ సాగు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించేందుకు విస్తృత స్థాయి తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. ఈ తనిఖీల్లో భాగంగా డ్రోన్‌ల సహాయంతో వ్యవసాయ భూములు, అటవీ ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, ఒంటరి పొలాలు, దూర గ్రామ ప్రాంతాలపై రైతులకు ఇబ్బంది లేకుండా గగనతల పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుంది.

గంజాయి లాంటి మాదకద్రవ్యలపై ఉక్కుపదం మోపుతూ జిల్లా మొత్తం జల్లెడ పట్టే విధంగా తనిఖీలు





నిర్వహిస్తూ, గంజాయి సాగుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించడం, పాత గంజాయి నేరస్తులు, గంజాయి విక్రయించే వ్యక్తులు, అక్రమ రవాణా మార్గాలు, గంజాయి నిల్వ చేసే ప్రాంతాలు, విక్రయ కేంద్రాలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ సాగు, రవాణా, నిల్వ, విక్రయం, వినియోగంపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తూ, ఎవరైనా ఈ అక్రమాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సీసీఎస్ బృందాలు, స్పెషల్ పార్టీ పోలీసులు, స్థానిక పోలీస్ సిబ్బంది సమన్వయంతో రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తూ గంజాయి అక్రమాలను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలపై పోలీస్ శాఖ రాజీ పడదని స్పష్టం చేశారు.

గంజాయి సాగు, అక్రమ రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే, భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇస్తూ, ప్రజల సహకారంతోనే గంజాయి రహిత మహబూబాబాద్ జిల్లా సాధ్యమవుతుందని తెలిపారు.

# శ్రీ కృష్ణ యాదవ సంఘం 2026 క్యాలెండర్ విడుదల

మల్కాజిగిరి:08 జనవరి ,

తెలుగు వెలుగు న్యూస్



శ్రీ కృష్ణ యాదవ సంఘం మల్కాజిగిరికి ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను గురువారం ఘనంగా విడుదల చేశారు. కార్యక్రమంలో మండల్ రాధాకృష్ణ యాదవ్, శివకుమార్ యాదవ్, బాలరాజు యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గత పది సంవత్సరాలుగా యాదవులందరి సహకారంతో ప్రజలకు మేలు చేసే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం కొత్త క్యాలెండర్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉందని సంఘ సభ్యులు తెలిపారు.సమాజ సేవతో పాటు సంప్రదాయాలను కాపాడే విధంగా సంఘం ముందుకు సాగుతోందని వారు అన్నారు.

# ప్రజా ప్రతిభ క్యాలెండర్ ఆవిష్కరించిన హుజురాబాద్ టౌన్ సిఐ టి.కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ కెంసారపు

తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 08



ప్రజా ప్రతిభ క్యాలెండర్ హుజురాబాద్ ఆర్.సి రిపోర్టర్ ఇప్పకాయల సాగర్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో హుజూరాబాద్ టౌన్ సిఐ టీ.కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ ప్రజా ప్రతిభ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పత్రికావిలేకరులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రభుత్వము ప్రజా శ్రేయస్సు కొరకు పని చేయునట్లుగా చూడవలసిన బాధ్యత విలేకరులపైన ఉందని అదే విధంగా ప్రజలను కూడా ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ, సమాజంలో ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. ప్రభుత్వానికి నాలుగవ మూల స్తంభమైన పత్రికలు పారదర్శకంగా పనిచేస్తూ ప్రభుత్వానికి సమాజానికి ఆదర్శంగా ఉంటూ ఉన్నత మైన సేవలను ఎల్లప్పుడూ అందించడంలో ప్రజా ప్రతిభ పత్రిక కూడా ముందు బాగాన ఉంటూ పేరు ప్రఖ్యాతులు గడించాలని ఆకాంక్షంచినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్, మాజీ సర్పంచ్ రామ్ శంకర్ గౌడ్, పూలే కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్స్ కె.నరసింహారెడ్డి, యాదగిరి నాయక్, కన్నెబోయిన తిరుపతి, తాటిపాముల కనుకయ్య, బొంగోని వెంకటయ్య, తాత సమ్మయ్య, కన్నెబోయిన సమ్మయ్య, మాచర్ల నరేష్, తాళ్ల పెల్లి రాజేష్, సందమల్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 8

మహబూబాబాద్ జిల్లా

జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా పోలీసు రెవెన్యూ మరియు సంక్షమ శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మహబూబాబాద్ జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ పిలుపునిచ్చారు. " బాల్ వివాహ్ ముక్త్ భారతు 100 రోజుల కార్యక్రమం లో భాగంగా న్యాయమూర్తి పోలీసు, రెవెన్యూ అధికారులతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పోలీసు నిఘా విభాగానికి అన్ని రకాల సమాచారాలు వస్తుంటాయని ఇటువంటి వాటిలో బాల్యవివాహాల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాల్య వివాహం గురించి




సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచటంతో పాటు అటువంటి బాల్య వివాహాన్ని ఆపి బాలికకు చదువు చెప్పించడం సహాయ పడాలని సూచించారు. వివాహం జరిగిన తర్వాత సమాచారం వచ్చినట్లయితే సంబంధిత చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాలు లేదా ఫోక్సో చట్టానికి సంబంధించి బాధిత బాలికలు పాఠశాలల్లో వివక్షకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆయన ఆదేశించారు. గుర్తుతెలియని వాహనాల వల్ల జరిగే ప్రమాదాలలో బాధితులకు నష్టపరిహారం చెల్లించే విషయంలో పోలీసు అధికారులు న్యాయ సేవ సంస్థ సహాయాన్ని తీసుకోవాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని షాకెల్లి మాట్లాడుతూ నామాలపాడు మరియు కొత్తగూడ ప్రాంతాలలో ఉన్న ఇటుక బట్టీలలో తల్లిదండ్రులతో నివసిస్తున్న పిల్లల చదువు మరియు పౌష్టికాహారం విషయంలో శ్రద్ధ తీసుకోవాలని జిల్లా సంక్షమ అధికారిని కోరారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి, ఏ. కృష్ణ తేజ్, ఎం. ధీరజ్ కుమార్, జాయింట్ కలెక్టర్ అనిల్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్, జిల్లా విద్యాశాఖ అధికారి వి. రాజశేఖర్, జిల్లా సంక్షమ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ అధికారులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం గ్రామ సర్పంచ్ కోలన్ రవి కళ రెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



భువనగిరి మండలంలోని రామచంద్రపురం గ్రామ పంచాయతీ గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కోలన్ రవి కల కృష్ణారెడ్డి గురువారం భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామచంద్రపురం సర్పంచ్ కొలను రవికళ కృష్ణారెడ్డి వారితో పాటు వార్డ్ మెంబర్ మద్రిపల్లి లావణ్య భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి శాలతో సన్మానించారు.అదేవిధంగా ఎమ్మెల్యే గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ. రామచంద్రాపురం గ్రామపంచాయతీ అభివృద్ధి కిఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధి నా ధ్యేయం ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ మెంబర్ తంగాలపల్లి రవికుమార్, మండల అధ్యక్షుడు ఎలిమిటి కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ సిరి పంగా చందు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడమ పెంట ఎల్లయ్య, శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి గ్రామ అంగన్వాడి కేంద్రంఉ2 లో అక్షరాభ్యాస కార్యక్రమం

**●చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహణ**

ఎల్కతుర్తి జనవరి 08

తెలుగు వెలుగు

ఎల్కతుర్తి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంఉ2లో గురువారం అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య, ఉప సర్పంచ్ గౌడిశాల రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారులకు విద్య ప్రాముఖ్యతను వివరించి, తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసు నుంచే చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని వారు సూచించారు.కార్యక్రమంలో హెల్త్ ఏఎన్ఎం స్వరూపారాణి, ఆశా వర్కర్ రాధిక, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, జీరో నుంచి ఐదు సంవత్సరాల పిల్లల తల్లులు, మహిళలు పాల్గొన్నారు. ఈ





సందర్భంగాకడారి సంధ్య వారి పాపకు కుంతమల్ల ఝాన్సీ వారి పాపకు సాంప్రదాయబద్ధంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి అక్షయ, అయిత కవిత, దుంపేటి అరుణ, ఓల్లాల సావిత్రి, కందుకూరి జ్యోతి, గౌడిశాల వజ్ర, గౌడిశాల రాజేశ్వరి, పాలకుర్తి రాజేశ్వరి, యాజు బేగం తదితరులు పాల్గొన్నారు.అలాగే ఏఎల్ఎంసీ కమిటీ సభ్యులు గౌడిశాల గౌతమి, అయిత ప్రమీల, అంగన్వాడి టీచర్ గౌడిశాల శోభారాణి, ఆయా టీ సుభద్ర పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కూతురు పుట్టిన రోజు కు పలుకల పంపిణీ

వెల్దండ,జనవరి,8 (తెలుగు వెలుగు న్యూస్)



మండల కేంద్రానికి చెందిన ఆర్య వైశ్య సంఘం నాయకులు,ప్రజాదర్బార్ రిపోర్టర్ బిక్కుమల్ల శ్రీనివాస్ కూతురు రమ్య జన్మదినం సందర్భంగా గురు వారం పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య, చేతుల మీదుగా పలకలను పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను వార్డు సభ్యులు శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు బాల్ రాజు నాయకులు పుల్లయ్య ఎండి రషీద్ తిరు పతి రెడ్డి అంజయ్య భరత్ ,పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# శస్త్ర పాఠశాల లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 08

హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో భోగిమంటలు, రంగ వల్లులు వేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలను కరస్పాండెంట్ వేణుమాధవ్ ప్రారంభించి ఉట్టిని కొట్టారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మన సాంస్కృతి





సాంప్రదాయాలు, కట్టుబాట్లు,పండుగలు గుర్తు ఉండేలా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు వేసిన రంగవల్లులను పరిశీలించి ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం గ్రామ సమస్యలైన ఇండ్ల నష్ట పరిహారం కబ్జా భూములను పరిహారం అందించాలి...

**●ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు విషయమై ఎమ్మెల్యే కుంభం రాష్ట్ర ముఖ్యమంత్రితో దృష్టికి తీసుకోవాలని వినతి...**

తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:
భువనగిరి శాసనసభ్యులు శ్రీ గ్రామ సమస్యలైన ఇండ్ల నష్ట పరిహారం కబ్జా భూములను పరిహారం మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు విషయమై రాష్ట్రకుంభశీ అనిల్ కుమార్ రెడ్డి బి. ఎన్. తిమ్మాపురం గ్రామ సమస్యలపై శీతాకాల సమావేశంలో అసెంబ్లీలో మాట్లాడడం జరిగింది.



గ్రామ సమస్యలైన ఇండ్ల నష్ట పరిహారం కబ్జా భూములను పరిహారం మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని మరియు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారిని మన ఉమ్మడి నల్లగొండ జిల్లా సహచర ఎమ్మెల్యేలతో కలిసి గ్రామ సమస్యలపై నూతన గ్రామ అభివృద్ధి పనులపై చర్చించినందుకు గ్రామం తరపున ఈరోజు మన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి గారిని భువనగిరి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..

ఈ కార్యక్రమంలో టిటిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నేపు గణేష్. మాజీ సర్పంచ్ రావుల నందు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గంగదేవి బాల్ రాజ్. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిన్నా నర్సింహ. బిచ్చల ఎల్లేష్. ముదిరాజ్ సంఘం డైరెక్టర్ జిన్నా అనీల్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి పాలకవర్గం నిబద్ధత

చింతపల్లి, జనవరి 8 (తెలుగు వెలుగు న్యూస్)
గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, పాలకవర్గంతో సమన్వయం చేసుకుని పరిష్కార దిశగా ముందుకెళ్తామని చింతపల్లి గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ తెలిపారు. ప్రజల సహకారంతో చింతపల్లి గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.ప్రభుత్వం తరపున గ్రామ పంచాయతీ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తామని పేర్కొన్న సర్పంచ్, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకతతో పాటు వేగవంతమైన చర్యలు తీసుకుంటామని, అందరి సహకారంతో అభివృద్ధి పనులు చేపడతామని



చెప్పారు.ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలోని 12వ వార్డులో పైప్‌లైన్ లీకేజ్ సమస్యపై సర్పంచ్ స్పందించారు. వార్డు ప్రజలు సమస్యను తన దృష్టికి తీసుకురాగానే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి గురువారం పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి చేయించామని తెలిపారు. ప్రజల దైనందిన అవసరాలకు ఇబ్బంది కలగకుండా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని, ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరించే ప్రయత్నం చేస్తామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలుఉపాలకవర్గం మధ్య సమన్వయం ఉంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, 12వ వార్డు సభ్యులు చెట్లపల్లి స్వాతి ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, ముషావర్ తదితరులు పాల్గొన్నారు

# "ఇద్దరు" ఉన్నత స్థాయి ఉద్యోగుల ఆత్మీయ స్నేహబంధం.

పినపాక, జనవరి 8,
తెలుగు వెలుగు న్యూస్.

**- ఒకరు డి ఎస్ పి - మరొకరు ఎం పీ ఓ దారులు వేరైనా చెరగాని స్నేహబంధం.**

**- జాతీయ కబడ్డీ క్రీడల పోటీల్లో ఇద్దరి స్నేహితుల ఆత్మీయ క్షణాలు.**

విద్యార్థి దశలో ఉస్మానియా యూనివర్సిటీలో మొదలైన స్నేహరౌ కాలంతో పాటు వృత్తులు మారినా, బాధ్యతలు పెరిగినా, ఆ అనుబంధానికి మాత్రం ఎలాంటి దూరం పడలేదు. ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డ ఇద్దరు స్నేహితులు



సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఆత్మీయ క్షణాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిరునవ్వుతో ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ, పాత జ్ఞాపకాలను తలుచుకున్నారు. "కాలం మారినా మన స్నేహం మారలేదు" అని ఒకరు భావోద్వేగంగా అన్నారు. మరో స్నేహితుడు స్పందిస్తూ, "మన ప్రయాణాలు వేర్వేరు అయినా గమ్యం మాత్రం స్నేహమే" అని చెప్పారు.

ఉద్యోగ బాధ్యతల మధ్యనైనా స్నేహానికి సమయం కేటాయించాలన్న సందేశాన్ని ఈ కలయిక ఇచ్చింది. "విజయం మనను పెద్దవాళ్లను చేసింది కానీ, స్నేహమే మనను మనుషుల్ని చేసింది" అంటూ వారు నవ్వుతూ పేర్కొన్నారు.ఈ ఆత్మీయ భేటీ చూసిన వారు, "ఇలాంటి స్నేహాలు అరుదూ ఇవే జీవితానికి నిజమైన సంపద" అంటూ అభినందించారు. నిజమైన స్నేహం పదవులు, హోదాలకు అతీతమని మరోసారి నిరూపించిన ఈ కలయిక, అందరికీ స్ఫూర్తిగా నిలిచింది.వారిలో ఒకరు మణుగూరు డి.ఎస్.పి వంగా రవీందర్ రెడ్డి కాగా మరొకరు పినపాక ఎంపీ ఓ వెంకటేశ్వరరావు తమ బాధ్యతలను ప్రస్తుతం వారి స్థానాల్లో నిర్వహిస్తున్నారు. ఈ అపురూప దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరు కూడా వీరి స్నేహం ఇలాగే కలకాలం కొనసాగాలని కోరుకున్నారు.

# హత్య కేసులో నేరస్తునికి జీవిత ఖైదు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 8
మహబూబాబాద్ జిల్లా
బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 సంవత్సరంలో నమోదైన హత్య కేసులో నేరస్తునికి గౌరవనీయ న్యాయస్థానం జీవిత ఖైదు శిక్ష విధించింది.

వివరాల్లోకి వెళితే, తేదీ 15-02-2021 నాడు జంజిరాల వెంకటమ్మ ఫిర్యాదు మేరకు ఆమె కుమార్తె కొండబత్తుల సరిత (వయస్సు 20 సంవత్సరాలు) ను ఆమె భర్త కొండబత్తుల నరేష్ మద్యం మత్తులో అనుమానంతో నిత్యం వేధిస్తూ, శారీరకంగా హింసించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కూడా బాధితురాలిపై దాడులు చేసిన కారణంగా ఆమెను పిల్లలతో కలిసి మాతృగృహానికి పంపించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అనంతరం తేదీ 14-02-2021 నాడు నేరస్తుడు జయ్యారం గ్రామానికి వచ్చి, 15-02-2021 ఉదయం సరితను ఆసుపత్రికి తీసుకెళ్తానని నమ్మబలికి, తన ద్విచక్ర వాహనంపై సరితను మరియు ఆమె చిన్న కుమార్తెను తీసుకొని బయలుదేరాడు. అయితే ఆసుపత్రికి తీసుకెళ్లకుండా బయ్యారం మండలం నామాలపాడు గ్రామ శివారులోకి తీసుకెళ్లి, అక్కడ సరితను కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది.

ఈ ఘటనపై బయ్యారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రాథమిక దర్యాప్తు చేపట్టి, అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో లోతైన దర్యాప్తు నిర్వహించారు. ఘటనకు సంబంధించిన అన్ని సాక్ష్యధారాలను సేకరించి, నేరస్తుడిపై కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయడం జరిగింది.

ఈ కేసును విచారించిన గౌరవనీయ న్యాయస్థానం సమర్పించిన సాక్ష్యలను పరిశీలించి, నేరం రుజువైన నేపథ్యంలో నేరస్తునికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.

ఈ కేసులో పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించి, నేరస్తునికి శిక్ష పడేలా చేసిన బయ్యారం పోలీస్ అధికారులను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ అభినందించారు న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# భద్రాద్రి శ్రీరామునిసేవలో తరిస్తున్న శాంతాబయో టెక్ చైర్మన్ శ్రీ వరప్రసాద్ రెడ్డిగారినిసత్కరించిన భక్తరామదాసువారసు లు.

తెలుగు వెలుగు న్యూస్ జనవరి 7 బ్యూరో చీఫ్.
ప్రముఖ వ్యాపారవేత్త శాంతా బయోటెక్ చైర్మన్ శ్రీ వరప్రసాద్ రెడ్డి గారు వ్యాపారంతో పాటు నిరంతరం దైవ, ధర్మ కార్యక్రమాలలో పాల్గొంటూ,ఆధ్యాత్మిక సంబంధమైన కార్యాలకు కూడా సహాయం చేస్తున్న శాంతా బయోటెక్ చైర్మన్ లాంటి వారిని అభినందించక తప్పదు. నిరంతరం శ్రీరామ సేవలో పాల్గొంటూ భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ప్రతి ఏటా తమ నివాసంలో జరిపిస్తున్న శ్రీ వరప్రసాద్ రెడ్డి గారిని భక్త రామదాసు 11వ తరం వారసులు శ్రీ కంచర్ల.వెంకటరమణ గారు శాంతా బయోటెక్ చైర్మన్ దంపతులను గురువారం వారి నివాసంలో



కలసి, శ్రీరామసేవలో తరిస్తూ, ఆధ్యాత్మిక వేత్తలను, కవి పండితులను సత్కరిస్తున్నందుకు రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ముత్యాల తలంబ్రాలు, స్వామివారి



పూజా అక్ష0తలు శాంతా బయోటెక్ అధినేతకు సమర్పించి శాలువాతో సత్కరించారు. భద్రాచల క్షత్ర మహత్య పుస్తకాన్ని రెడ్డి గారికి అందజేసి భద్రాచల క్షత్ర విశేషాలను తెలిపారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత కు శ్రద్ధాంజలి ఘటించిన మాజీ శాసనసభ్యులు శ్రీ తాటి.





తెలుగు వెలుగు న్యూస్ జనవరి7 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం
దివ్య క్షత్రం భద్రాద్రి కి అతి సమీపంలో ఉన్న సారపాక పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వర్గీయ యడమకంటి రోశిరెడ్డి గారి అపరకర్మలో పాల్గొ న్నమాజీ ఎమ్మెల్యే శ్రీ తాటి,రోషి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అందరికీ ఉపయోగపడే శ్రీ రోషి రెడ్డి ఆత్మకు శాంతిని కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బూర్గంపాడు,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే,మాజీ ట్రైకార్ చైర్మన్ శ్రీ తాటితోపాటు, కోటి రెడ్డి, కృష్ణారెడ్డి, బీజ్జం. వెంకటేశ్వర రెడ్డి,బాలి శ్రీ హరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి రెండు నియోజకవర్గాలకు సెంట్రలైజ్డ్ కిచెన్‌లు: సీఎం రేవంత్

హైదరాబాద్: ప్రతి రెండు నియోజకవర్గాలకు ఒక సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. సమీక్షలో ప్రభుత్వ సలహాదారులు కేకే, సుదర్శన్‌రెడ్డి, వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాట్లపై చర్చ జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన బ్రేక్‌ఫాస్ట్, లంచ్ అందించాలని సీఎం ఆదేశించారు. సోలార్ కిచెన్లు ఏర్పాటు చేసే అంశాన్నిచ పరిశీలించాలరని రేవంత్ సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం వేగంగా జరగాలని ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపుల్లో యంగ్ ఇండియా స్కూళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.



రేవంత్‌ను కలిసిన హిమాచల్ విద్యాశాఖ మంత్రి
సచివాలయంలో సీఎం రేవంత్‌ను హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కమార్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో తీసుకువస్తోన్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు వివరాలను రోహిత్ కుమార్‌తో రేవంత్ పంచుకున్నారు. జాతీయ విద్యా విధానం తరహాలో త్వరలో తెలంగాణ విద్యా విధానాన్ని తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి తీసుకుంటున్న చర్యలను సీఎం రేవంత్ వివరించారు.

# తిరుమలలో రథసప్తమి వేడుకలు.. 3 రోజుల పాటు ఎస్ఎస్‌డీ టోకెన్లు రద్దు

తిరుమల: తిరుమలలో ఈనెల 25న రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్లు తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. గురువారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో రథసప్తమి ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. రథసప్తమికి భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో 24 నుంచి 26 వరకు స్లాటెడ్ సర్వదర్శనం (ఎస్ఎస్‌డీ) టోకెన్ల జారీ రద్దు చేస్తున్నట్లు వెంకయ్య చౌదరి తెలిపారు.



ప్రొటోకాల్ దర్శనాలు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని చెప్పారు. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవలను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్‌ఆర్‌ఐలు, చిన్నారుల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాలను సైతం రద్దు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వైకుంఠ ద్వార దర్శనాలను అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో విజయవంతం చేశారని, అధికారులందరూ అదే స్ఫూర్తితో రథసప్తమి వేడుకలను అద్భుతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

# జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగల ఆందోళన.. అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత

ంహైదరాబాద్: అశోక్‌నగర్‌లోని సెంట్రల్ లైబ్రరీ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలంటూ నిరుద్యోగులు రోడ్డెక్కారు. కేంద్ర గ్రంథలయం నుంచి అశోక్‌నగర్ చౌరస్తాకు ర్యాలీగా వచ్చిన నిరుద్యోగులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆందోళనకారులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. అభ్యర్థులను చెదరగొట్టిన పోలీసులు.. కొందరిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.



జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా నిరుద్యోగులు డిమాండ్ చేశారు. ఈ ఘటనతో ఆశోక్‌నగర్‌లో కొద్ది సేపు ట్రాఫిక్ స్తంభించింది.

# మదర్ డెయిరీ నూతన ఛైర్మన్‌గా ప్రభాకర్‌రెడ్డి

హైదరాబాద్: నార్ముల్ మదర్ డెయిరీ నూతన ఛైర్మన్‌గా మందడి ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ- రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నార్ముల్ మదర్ డెయిరీకి ఇప్పటి వరకు ఛైర్మన్‌గా పనిచేసిన మధుసూదన్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పాడి రైతుల పెండింగ్ బిల్లులు అందజేసేందుకు ఓ డైరెక్టర్ ముందుకు రావడంతో.. పాడి రైతుల సంక్షమం కోసం తన పదవిని త్యాగం చేస్తూ రాజీనామా చేసినట్టు మధుసుదన్ రెడ్డి పేర్కొన్నారు.



## "పూలే" సినిమా ప్రతి ఒక్కరిలో సేవా స్ఫూర్తి కలిగిస్తుంది - నిర్మాత, ప్రముఖ జర్నలిస్ట్ పొన్నం రవిచంద్ర






భారతజాతి గర్వించదగ్గ గొప్ప సామాజిక సంస్కర్తలు మహాత్మ పూలే, సావిత్రీబాయి పూలే జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన సినిమా "పూలే". ఈ చిత్రంలో ప్రతీక్ గాంధీ, పత్రలేఖ పాల్ ప్రధాన పాత్రల్లో నటించారు. అనంత్ మహదేవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా హిందీలో గతేడాది విడుదలై ఘన విజయం సాధించింది. ప్రముఖ జర్నలిస్ట్ పొన్నం రవిచంద్ర "పూలే" చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇటీవల ఈ సినిమా ప్రదర్శనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఘన విజయం సాధించిన నేపథ్యంలో తన కృతజ్ఞతను తెలియజేస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు నిర్మాత, జర్నలిస్ట్ పొన్నం రవిచంద్ర. ఈ కార్యక్రమంలో "పూలే" సినిమాకు పనిచేసిన ఇతర చిత్ర బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో

నిర్మాత, ప్రముఖ జర్నలిస్ట్ పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ – ఈ రోజు మన ఆడబిడ్డలు చదువుకుని గొప్ప స్థాయికి వెళ్తున్నారంటే కారణం సావిత్రీబాయి పూలే ఎన్నో ఏళ్ల కిందట చేసిన కృషి కారణం. సమాజంలోని ఎన్నో దురాచారాలను రూపుమాపేందుకు పూలే దంపతులు పోరాటం చేసి, సమాజ హితం కోసమే తమ జీవితాలను అంకితం చేశారు. మూఢ నమ్మకాలు, దురాచారాల నుంచి మహిలళను కాపాడేందుకు వారు చేసిన కృషి అద్భుతమైనది. వితంతు పునర్వివాహాలు జరిపించారు. ఇలాంటి గొప్పవారి జీవిత చరిత్ర మన వాళ్లకు సినిమా మాధ్యమం ద్వారా తెలియజెప్పాలనే "పూలే" సినిమాను తెలుగులోకి తీసుకొస్తున్నాం. గతంలో పైడి జయరాజ్ వంటి నేను అనేక డాక్యుమెంటరీస్ ద్వారా అంతర్జాతీయ అవార్డులు, ప్రశంసలు పొందాను. ఇది హిందీ అనువాదమైనా ఎక్కడా ఆ ఫీల్ కలగదు. తెలుగు చిత్రంలాగే ఉంటుంది. మాటలు, పాటల విషయంలో ఆ జాగ్రత్తలు తీసుకున్నాం. ఎంఎం శ్రీలేఖ గారు సంగీతాన్ని అందించారు. పూర్ణ చంద్ర, డా.తంగెళ్ల శ్రీదేవి రెడ్డి పాటలు రాశారు. చేతన్ కత్తి డైలాగ్స్ అందించారు. తిరుపతి, జనని నిర్మాణ పర్యవేక్షణలో "పూలే" సినిమాను తెలుగు ప్రేక్షకులకు విజయవంతంగా అందించబోతున్నాం. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ నెలాఖరుకు "పూలే" సినిమాను విడుదలకు తీసుకొస్తాం. ప్రభుత్వం కూడా మా సినిమాకు సహకారం అందించాలని కోరుతున్నా. అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇతర చిత్ర బృంద సభ్యులు పాల్గొని "పూలే" సినిమాకు పనిచేయడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.

నటీనటులు – ప్రతీక్ గాంధీ, పత్రలేఖ పాల్, తదితులు

టెక్నికల్ టీమ్

ఋఋఋ

డైలాగ్స్ – చేతన్ కత్తి

పాటలు – పూర్ణచంద్ర, డా.తంగెళ్ల శ్రీదేవి రెడ్డి

నిర్మాణ పర్యవేక్షణ – తిరుపతి, జనని

ఎడిటింగ్ – ఉదయ్

సహ నిర్మాతలు – సి వి నవీన్ కుమార్, రాజీవ్ చంద్ర పొన్నం

నిర్మాత – పొన్నం రవిచంద్ర

దర్శకత్వం – అనంత్ మహదేవన్

పీఆర్ఓ – మూర్తి మల్లాల

## శోభిత ధూళిపాల ముఖ్యపాత్రలో నటిస్తూ తెలుగు ఒరిజినల్ క్రైమ్ సస్పెన్స్ డ్రామా "చీకటిలో" ఉ జనవరి 23న ప్రైమ్ వీడియోలో ప్రపంచవ్యాప్తంగా




చంద్ర పెమ్మరాజు రచనా సహకారంతో శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించిన చిత్రం "చీకటిలో" సురేష్ ప్రొడక్షన్ ప్రై.లి. బ్యానర్ పై డి. సురేష్ బాబు నిర్మించగా ప్రైమ్ ఒరిజినల్ సినిమాగా రానుంది.

భారతదేశపు ప్రేక్షకుల అత్యంత పాత్రను పొందిన ప్రైమ్ వీడియో ఈ ప్రైమ్ ఒరిజినల్ తెలుగు సినిమా చీకటిలో ప్రపంచవ్యాప్త ప్రీమియర్ తేదీగా జనవరి 23 ను ప్రకటించింది. హైదరాబాద్ నేపథ్యములో చిత్రీకరించబడిన ఈ క్రైమ్ సస్పెన్స్ సినిమా, సంధ్య అనే ఒక ట్రూ క్రైమ్ పాడ్కాస్టర్ చుట్టూ తిరుగుతుంది. సంధ్య పాత్రను శోభిత ధూళిపాల పోషించారు. ఆమె నగరములో జరిగే కొన్ని దారుణమైన చీకటి రహస్యాలను వెలికితీస్తుంది. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సురేష్ ప్రొడక్షన్స్ ప్రై. లి. బ్యానర్ పై డి. సురేష్ బాబు నిర్మించగా ఈ చిత్రానికి చంద్ర పెమ్మరాజు రచనా సహకారం అందించారు. ఈ చిత్రములో ప్రధాన పాత్రలలో శోభిత ధూళిపాలతో పాటు విశ్వదేవ్ రాచకొండ కనిపించనున్నారు. వెంట చైతన్య విశాలక్ష్మ, ఈషా చావ్లా, ఝాన్సీ, ఆమని, వడ్లమాని శ్రీనివాస్ ఇతరులు కీలక పాత్రలు పోషించారు. ఈ తెలుగు ఒరిజినల్ సినిమా ప్రైమ్ వీడియో భారతదేశములో అలాగే ప్రపంచవ్యాప్తంగా 240 పైగా దేశాలలో జనవరి 23న ప్రీమియర్ అవుతుంది.

ఎప్పుడు సందడిగా ఉండే హైదరాబాద్ నేపథ్యములో సాగే కథతో, చీకటిలో ఒక అద్భుతమైన తెలుగు ఒరిజినల్ క్రైమ్ సస్పెన్స్ సినిమాగా నిలుస్తుంది. ఇందులో సంధ్య అనే ట్రూ క్రైమ్ పాడ్కాస్టర్, తన వద్ద శిక్షణ పొందుతున్న వ్యక్తి అనుమానాస్పద మృతికి న్యాయం చేయాలనే అలుపెరగని ప్రయత్నములో, దారుణమైన నేరాల గురించి కనిపెడుతుంది.

"ప్రైమ్ వీడియో వద్ద, మేము సాహసోపేతమైన, దక్షణాది మూలాలు ఉన్న సృజనాత్మకందా ఉండే దక్షణభారత ఒరిజినల్స్ ను విస్తరించాలనే ఆశయం కోసం పనిచేస్తున్నాము. సస్పెన్స్ థ్రిల్లర్లు చాలా జనాదరణ పొందుతుండగా, భావోద్వేగ అవగాహన ఉన్న కథనాలను అందించడముపై మేము దృష్టి సారిస్తున్నాము. మా తెలుగు ఒరిజినల్ సీరీస్ ధూత ప్రేక్షకులలో ఎక్కువగా ఆదరణ పొందింది. మా రాబోయే తెలుగు అమెజాన్ ఒరిజినల్ చీకటిలో ఈ కూడా అలాగే ఆదరణ పొందుతుంది", అని నిఖిల్ మధోక్, డైరెక్టర్ ఉ హెడ్ ఆఫ్ ఒరిజినల్స్, ప్రైమ్ వీడియో ఇండియా అన్నారు. "ఇతర చిత్రాల నుండి చీకటిలో సినిమాను భిన్నంగా ఉంటుంది. కథనములో కీలకపాత్ర పోషించే పాడ్కాస్ట్ వంటి ఆధునిక కథనాల మాధ్యమాల కలయిక ఈ చిత్రం. ఈ సినిమా యొక్క తట్టుకోగలిగిన సామర్థ్యము, సోదరిభావన అనే యూనివర్సల్ థీమ్స్ తెలుగు-మాట్లాడేవారిని ఆకర్షిస్తాయి. భారతదేశముతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులతో కనెక్ట్ అవుతాయి. ఈ ఒరిజినల్ సినిమాతో మేము సురేష్ ప్రొడక్షన్స్ తో మా దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని మరింత పెంచుకోవడానికి మెమెంతో సంతోషిస్తున్నాము. చీకటిలో ఒక గగుర్పొడిచే థ్రిల్లర్. జనవరి 23న ప్రైమ్ వీడియోపై ప్రీమియర్ గా ప్రసారం అవుతూ ప్రపంచములో ఉండే ప్రేక్షకులలో ప్రతిధ్వనిస్తుందని మేము విశ్వసిస్తున్నాము."

చీకటిలో నిర్మాత డి. సురేష్ బాబు తన అభిప్రాయాలను పంచుకుంటూ... "చీకటిలో ఒక భావోద్వేగాలు నిండిన సస్పెన్స్ డ్రామా. చీకటిని ఎదుర్కోవడానికి, నిజాలు మాట్లాడటానికి కావలసిన ధైర్యాన్ని ఇది అన్వేషిస్తుంది. ఈనాటి సమాజములో ఇది మనకెంతో అవసరం. ఈ అమెజాన్ ఒరిజినల్ కోసం ప్రైమ్ వీడియోతో కలిసి పనిచేయడం ఒక అద్భుతమైన అనుభవాన్ని ఇచ్చింది. ఈ సినిమా దీర్ఘకాలంగా కొనసాగుతున్న మా భాగస్వామ్యములో మరొక మైలురాయి. కేవలం వినోదాన్ని అందించడమే కాకుండా, ప్రేక్షకులను కట్టిపడేసే ఇలాంటి పాత్రలతో ప్రత్యేకమైన మూలాలు కలిగిన కథనాలకు దోహదపడాలనే మా విజన్ ను పంచుకుంటాము. తన ఉత్కంఠభరితమైన కథ, శక్తివంతమైన నటనతో చీకటిలో ఒక మరపురాని ఉత్తేజకరమైన ప్రయాణాన్ని అందిస్తుంది. భారతదేశముతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు జనవరి 23న ప్రైమ్ వీడియో పై చీకటిలో ప్రీమియర్ గా ప్రసారం అవుతుంది. ప్రేక్షకులు ఈ క్రైమ్ థ్రిల్లర్ ను చూసి ఆనందిస్తారని మేము ఆశిస్తున్నాము."

## టాప్‌లో సారా అర్జున్..

### ప్రభాస్, విజయ్‌లను బీట్ చేసిన నటి

'ధురంధర్'తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు నటి సారా అర్జున్. ఈ సినిమా రిలీజైన నాటి నుంచి ట్రెండింగ్‌లో ఉన్న ఆమె తాజాగా అరుదైన ఘనతను సాధించారు. ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ. తాజాగా ఈ వారంలో ఎక్కువ ప్రజాదరణ పొందిన ఇండియన్ సెలబ్రిటీల జాబితాను విడుదల చేసింది. ఈ లిస్ట్‌లో సారా అర్జున్ అగ్ర హీరోలను బీట్ చేసి టాప్ వన్‌లో నిలిచారు.

ఒకవైపు బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తూ.. చరిత్రను తిరగరాస్తుండడంతో సారా అర్జున్‌కు ప్రేక్షకుల్లో విపరీతమైన ఆదరణ సొంతమవుతోంది. దీంతో అగ్ర తారలు ప్రభాస్, విజయ్‌లను వెనక్కినెట్టి ఆమె నంబర్ వన్ స్థానానికి చేరారు. ఈ లిస్ట్‌లో కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ 8లో ఉండగా.. ప్రభాస్ 19లో ఉన్నారు. అగస్త్య నంద 12లో, భాగ్యశ్రీ బోర్సే 15వ స్థానంలో నిలిచారు.'ధురంధర్'లో రణ్‌వీర్‌కు జోడీగా యాలినా జమాలిగా ఆమె ఆకట్టుకున్నారు. బాల నటిగా గుర్తింపు సొంతం చేసుకున్న ఆమె.. ఈ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నటుడు రాకేశ్ బేడీ ఆమెను ముద్దుపెట్టుకోవడం కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. తండ్రి తన కుమార్తెను ముద్దు పెట్టుకున్నట్లు సారాను ఆప్యాయంగా పలకరించానని ఆయన తర్వాత స్పష్టతనిచ్చిన విషయం తెలిసిందే.



# ఆ అభద్రతాభావం లేదు

ఆలస్యమైనా ఓ మంచి సినిమాతోనూ... గుర్తుండిపోయే పాత్రతోనూ ప్రేక్షకుల ముందుకొస్తున్నట్టు చెప్పారు సాక్ష వైద్య. 'ఏజెంట్' సినిమాతో తెరకు పరిచయమైన కథనాయిక ఈమె. రెండో చిత్రం 'గాండీవధారి అర్జున' తర్వాత కాస్త విరామం తీసుకుని, 'నారీ నారీ నడుమ మురారి'లో ఓ కథనాయికగా నటించింది. శర్వానంద్ కథనాయకుడు. సంయుక్త మరో కథనాయిక. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రూపొందిన ఈ చిత్రం సంక్రాంతిని పురస్కరించుకుని ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు కథనాయిక సాక్ష వైద్య.

"తెలుగులో తొలి రెండు అవకాశాలు వెంటవెంటనే వచ్చాయి. 'ఏజెంట్' చిత్రీకరణలో ఉన్నప్పుడే 'గాండీవధారి అర్జున' కోసం నన్ను సంప్రదించారు. వెంటనే ఒప్పుకున్నా. అయితే ఆ రెండు సినిమాల తర్వాత మలయాళం నుంచి అవకాశం రాగా, అటువైపు వెళ్లాను కానీ.. తెలుగులో మాత్రం తొందరపడలేదు. ఏదో ఒకటి చేయాలని ఏది పడితే అది చేయకుండా ఆచితూచి నిర్ణయం తీసుకోవాలనుకున్నా. అయితే 'ఏజెంట్' వేడుకలోనే నిర్మాత అనిల్ సుంకర నా దగ్గరకు వచ్చి తర్వాత 'మనం కలిసి మరో సినిమా చేద్దాం' అని చెప్పారు. ఆయన ఆ మాటని నిలబెట్టుకుంటూ నాకు 'నారీ నారీ నడుమ మురారి'లో అవకాశాన్ని ఇచ్చారు. సరైన అవకాశం కోసమే నేను చాలా రోజులపాటు ఎదురు చూశా. అది ఈ సినిమాతోనే దక్కడం ఎంతో తృప్తినిచ్చింది"."ఇందులో నేను పోషిస్తోన్న నిత్య పాత్ర నా వ్యక్తిత్వానికి చాలా దగ్గరగా ఉంటుంది. కాకపోతే ప్రపంచానికి అవసరమైనదానికంటే ఎక్కువ అమాయకత్వం నిత్యలో కనిపిస్తుంది. అదంతా తెరపై చూసి, కడుపుబ్బా నవ్వుకుంటారు. ఇందులో నాతోపాటు మరో కథనాయిక ఉందనే అభద్రతాభావం కానీ, తెరపైన ఎవరు ఎక్కువ సమయం కనిపిస్తారో అనే భయాలు కానీ నాలో ఏమాత్రం కలగలేదు. హీరో శర్వానంద్, నటులు నరేశ్, వెన్నెల కిశోర్, సంయుక్త తదితరులతో కలిసి నటించడం మంచి అనుభవం. దర్శకులపై రకరకాల ఒత్తిళ్లు ఉంటాయి. కానీ ఈ సినిమా సెట్‌లో మాత్రం రామ్ అబ్బరాజు ఎప్పుడూ నవ్వుతూనే కనిపించేవారు. దాంతో మా పని మరింత సులభమైపోయేది".

"ఆరంభంలోనే నా ౖరీర్ ఒడిదొడుకులకు గురైన మాట నిజమే. అయితే నా పనిని నేను చేసుకుంటూ వెళ్లడమే నా చేతుల్లో ఉందనే విషయం



‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456